ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 01-02- 2025 సంపుటి: 15 , సంచిక: 303 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## నేడే కేంద్ర బడ్జెట్

**పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025–26) బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆమెకు వరుసగా ఇది 8వసారి. ధరల చురకలు, అత్తెసరు వేతనాలతో సతమతమవుతున్న మధ్య తరగతి జనం.. ఈసారైనా నిర్మలమ్మ పన్ను భారాన్ని తగ్గించకపోదా అని గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు. పన్ను మినహాయింపు పరిమితిని భారీగా పెంచడంతో పాటు పన్ను రేట్లను తగ్గించాలని వారు కోరుకుంటున్నారు. కాగా, ఆర్థిక స్థిరీకరణ లక్ష్యాలకు కట్టుబడి ఉంటూనే మందగించిన వృద్ధిని మళ్లీ పరుగులు పెట్టించేందుకు బడ్జెట్‌లో చర్యలు చేపట్టవచ్చున్న అంచనాలున్నాయి. మార్కెట్లో వస్తు, సేవల వినియోగాన్ని పెంచడంపై ప్రధానంగా దృష్టిసారించే అవకాశం ఉంది.

## దమ్ముంటే అసెంబ్లీకి రా..

**లెక్కలు తేల్చుకుందాం.. కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్**



**రంగారెడ్డి జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):** తాను కొడితే మామూలుగా ఉండదన్న మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. 'బలంగా కొట్టడమేమోగానీ.. కట్టె లేకుండా నిలబడు చూద్దాం' అంటూ ఎద్దేవా చేశారు. ఫామ్‌హౌసలో ఉండి మాట్లాడటం కాదని, దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఎవరేంటో లెక్కలు తేల్చుకుందామని సవాల్ విసిరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తొలుత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులు పందికొక్కుల్లా దోచుకుతిన్నారని, పదేళ్లలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. "అన్ని వర్గాలకు పంగనామాలు పెట్టిన చరిత్ర చంద్రశేఖర్‌రావుది. జహంగీర్ పీర్ దర్గాకు రూ. 100 కోట్లు ఇస్తానని, రాజన్న సిరిసిల్ల ఆలయానికి రూ. 100 కోట్లు ఇస్తానని మోసం చేశాడు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టులు పూర్తిచేస్తామని మాట ఇచ్చి ఎండబెట్టి దుర్మార్గుడు. ఏడాది కూడా కాకముందే ఆయన కోసం ప్రజలు ఏడుస్తున్నారట! నీకోసం ఎవరూ బాధపడడం లేదు. నువ్వు బలంగా కొట్టడమేమోగానీ.. కట్టె లేకుండా నిలబడు చూద్దాం. 14 నెలలు ఫామ్‌హౌసలో ఉంటూ గంభీరంగా చూస్తున్నానంటున్నావ్. ఏం చూస్తున్నావ్? అచ్చోసిన ఆంబోతుల్లా కొడుకును, అల్లుడిని ప్రజల మీదకు వదిలావ్. వారు ఊరిమీద పడి మేస్తున్నరు. వారిని అదుపులో పెట్టుకో. నేను మీలా మాట ఇచ్చి మడమ తిప్పను. హామీలు ఇచ్చి ఎగ్గొట్టను. అబద్ధాలు చెప్పడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా. అయినా మీలో మార్పురాలేదు" అని రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.

తరువాయి 2వ పేజీలో...

## మోదీ సర్కారు మూడింతల వేగం

**జమిలి, వక్ఫ్, మహిళా బిల్లులే నిదర్శనం**
**పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

న్యూఢిల్లీ, జనవరి 31: నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడోసారి అధికారానికి వచ్చిన తర్వాత ఎన్డీఏ సర్కారు గత ప్రభుత్వాలకన్నా మూడు రెట్ల వేగంతో పని చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రభుత్వ పాలనలో విధాన వైకల్యం పూర్తిగా మాయమైందని కొనియాడారు. జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డు బిల్లులను ఇందుకు ఉదాహరణగా ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్ల దిశగానూ అడుగులు వేశామని చెప్పారు. శుక్రవారం ముర్ము బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. మోదీ సర్కారు విద్య, యువతకు ఉపాధి అంశాలపై ప్రధానంగా దృష్టిసారించిందన్నారు. దేశానికి మధ్య తరగతి అందిస్తున్న సేవలను గుర్తిస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరలు కల్పించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ఇటీవలే రైతులకు పీఎం కిసాన్ పథకం కింద 41వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని ప్రకటించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద మూడు కోట్ల ఇళ్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు.



**పోలవరం ప్రాజెక్టుకు రూ. 12 వేల కోట్లు**


ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అదనంగా రూ. 12 వేల కోట్లు మంజూరు చేసిందని రాష్ట్రపతి అన్నారు. ఆమె తన ప్రసంగంలో ప్రత్యేకంగా పోలవరం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ముందు ఇటీవల మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు, కుంభమేళాలో మరణించిన భక్తులకు నివాళులు అర్పించారు.

## రాష్ట్రపతినే అవమానిస్తారా..?

**సోనియా, రాహుల్ క్షమాపణ చెప్పాలి - ముర్ము పట్ల వారి వ్యాఖ్యలు సరికాదు: కిషన్‌రెడ్డి**



న్యూఢిల్లీ, జనవరి 31 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విషయంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖల పట్ల కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతిని సోనియా, రాహుల్ గాంధీ అవమానించడం అనాది నుంచి ఆ పార్టీ కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగమేనని విమర్శించారు. విదేశీ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ కీర్తిని దిగజార్చడానికి ఎంతకైనా దిగజారిపోయి పని చేస్తున్న కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ.. రాష్ట్రపతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను, రాజ్యాంగ వ్యవస్థలను, రాజ్యాంగం ప్రకారం నియమితులై అత్యున్నత పదవులను అలంకరించిన వ్యక్తులను.. దేనినీ, ఎవరినీ వదలకుండా అవమానించే సంప్రదాయాన్ని కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులు అనాది నుంచి కొనసాగిస్తూ వస్తున్నారని విమర్శించారు. అధికార దాహంతో వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్, సీబీఐ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలకు కాంగ్రెస్ నాయకులు రాజకీయాలను అంటగడతారని, దేశ అత్యున్నత పదవిని అలంకరించిన ఆదివాసీ మహిళను అవమానిస్తారని ధ్వజమెత్తారు. ఉభయ సభలను ఉద్దేశించి దేశం సాధించిన లక్ష్యాలను ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ముర్ము చేసిన ప్రసంగాన్ని 'బోరింగ్' అని రాహుల్ గాంధీ మాట్లాడటం దేనికి సంకేతమని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు



## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడానికే పది నెలలా?

**- అసెంబ్లీ పదవీకాలం ముగిసే సమయానికి నిర్ణయం వెలువరిస్తారా? : సుప్రీం**

న్యూఢిల్లీ, జనవరి 31 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి రీజనబుల్ (తగిన) సమయం అంటే ఎంత? నోటీసులు ఇవ్వడానికే స్పీకర్ కార్యాలయానికి పది నెలల సమయం పట్టిందా? అసెంబ్లీ పదవీకాలం ముగింపు దశలో స్పీకర్ నిర్ణయం చెబుతారా? మహారాష్ట్ర స్పీకర్‌లా వ్యవహరిస్తారా?' అంటూ ప్రశ్నలు కురిపించింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఆ తర్వాత పార్టీ ఫిరాయించారని, వారిపై స్పీకర్ చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ జనవరి 15న సుప్రీంకోర్టులో విడివిడిగా స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిలను అనర్హులుగా ప్రకటించేలా స్పీకర్‌ను ఆదేశించాలని ఆ పిటిషన్లలో కోరారు. వాటిపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు, మోహిత్ రావు, అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.

**పది నెలలైనా చర్యల్లేవు**


శేషాద్రి నాయుడు, మోహిత్ రావు వాదనలు వినిపిస్తూ.. 'ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. పది నెలలు దాటుతున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హైకోర్టు ఆర్డర్ వచ్చి ఇప్పటికి ఏడు నెలలు అవుతోంది. అయినా, నేటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు' అని తెలిపారు. స్పీకర్ తరఫున రోహత్గి వాదిస్తూ.. హైకోర్టు తీర్పు తర్వాత మళ్లీ రిట్ పిటిషన్లు దాఖలయ్యాయని, ఎమ్మెల్యేలకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ స్పందిస్తూ.. 'అదేంటి.. నోటీసులు ఇవ్వడానికే స్పీకర్ కార్యాలయానికి పది నెలలు పట్టిందా? స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి రీజనబుల్ సమయం అంటే ఎంత?' అని రోహత్గీని ప్రశ్నించారు.

తరువాయి 2వ పేజీలో...

## పన్ను వసూళ్లలో తెలంగాణ నెం.1

**రాష్ట్ర ఎంఎస్ఎంఈ విధానం భేష్ - సాగునీరు అందే భూములు 86 శాతం**
**దేశంలోనే నాలుగో స్థానం - మహిళల్లో యాజమాన్య స్ఫూర్తిని పెంచే 'వీ-హబ్': ఆర్థిక సర్వే**

న్యూఢిల్లీ, జనవరి 31 : పన్ను వసూళ్లలో సొంత పన్నుల సొమ్ములు సగానికిపైగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. తెలంగాణలో సొంత పన్ను వసూళ్లు 88 శాతం వరకు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మొత్తం పన్ను రాబడుల్లో సొంత పన్నుల వసూళ్లు సగానికి పైగా ఉన్న రాష్ట్రాలు దేశంలో 15 ఉన్నాయని.. వాటిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని శుక్రవారం పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే(2024-25) వెల్లడించింది. గత సెప్టెంబరులో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎసఎంఈ) విధానాన్ని ఆర్థిక సర్వే ప్రత్యేకంగా ప్రశంసించింది. చిన్న ఉత్పత్తిదారులు తమ వస్తువులను అమ్ముకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కామర్స్ హబ్‌లను నెలకొల్పాలని భావిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటికే కొత్త ఎంఎసఎంఈ విధానాన్ని ప్రకటించిందని తెలిపింది. దీనివల్ల ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ కామర్స్ పోర్టల్, ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ పోర్టల్లతో విక్రయదారులను ప్రోత్సహించడం ద్వారా ఎంఎసఎంఈల్లో ఈ-కామర్స్ ప్రవేశించేందుకు అవకాశం కలుగుతుందని సర్వే పేర్కొంది. ప్రజలకు రక్షిత తాగునీరిచ్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్‌ను నూటికి నూరు శాతం అమలు చేస్తున్న 8 రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఇక సేవల రంగంలో ప్రత్యేకతను ప్రదర్శిస్తున్న రాష్ట్రాల్లో ఐటీ సేవలతో కర్ణాటక, తెలంగాణ ముందున్నాయని తెలిపింది. తెలంగాణలో స్థూల రాష్ట్ర అదనపు




విలువనందించే సేవల (జీఎసవీఏ)లో మూడో వంతు రియల్ ఎస్టేట్ నుంచి లభిస్తున్నాయంది. ఐటీతోపాటు హైదరాబాద్‌లో ఆర్థిక సేవలందించే ఫిన్‌టెక్‌లు కేంద్రీకృతమవడం వల్ల కార్యాలయాలు, నివాస స్థలాలకు గిరాకీ పెరిగిందని వెల్లడించింది. తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు పట్టణాల్లో సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడినట్లు విశ్లేషించింది.

**డ్రోన్ల ద్వారా వ్యాక్సిన్లు, మందులు..**

డ్రోన్ల ద్వారా వ్యాక్సిన్లు, మందులను సరఫరా చేసేందుకు ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 2021 సెప్టెంబరులో వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి సహకారంతో

తరువాయి 2వ పేజీలో...

## కోడ్ సాకుతో భరోసా ఆపే కుట్ర

**రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన అన్ని పథకాలనూ కొనసాగించాలి**
**గద్దర్‌ను జీవితాంతం అవమానించింది కాంగ్రెస్సే**
**ఆయనపై ఉపా సహా 21 కేసులు పెట్టింది - కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):** బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉన్న గల్లీకి గద్దర్ పేరు పెడతానని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వలేదనే కోపంతో ఆయన మాట్లాడిన మాటలు చిన్న పిల్లల చేష్టల్లా ఉన్నాయని తెలిపారు. సీఎం అహం చల్లారుతుందంటే.. ఆయన ఏ గల్లీ పేరునైనా మార్చుకోవచ్చని అన్నారు. రేవంత్‌కు అంత ఆసక్తి, ధైర్యం ఉంటే.. ముందు హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా, నిజామాబాద్ పేరును ఇందూరుగా, ఆయన సొంత జిల్లా పేరును పాలమూరుగా మార్చాలని ఎక్స్ వేదికగా సంజయ్ డిమాండ్ చేశారు. "గద్దర్‌ను జీవితాంతం అవమానించింది కాంగ్రెస్ కాదా..? నక్సల్స్‌తో చర్చల సందర్భంగా గద్దర్‌ను మధ్యవర్తిగా ఉపయోగించుకున్నది ఎవరు..? ఆయనపై ఉపా కేసు పెట్టింది కాంగ్రెస్ కాదా..? గద్దర్‌పై 21 కేసులు పెట్టింది.. ఆయన పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేసింది ఎవరు..? దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు, చిట్టెం నర్సిరెడ్డి సహా అనేక మంది నేతలు, ఐపీఎస్ అధికారులు, ఎంతో మంది పోలీసుల కుటుంబాలు నక్సలిజం బాధితులు కాదా..? రాష్ట్ర హోం మంత్రిగా ఉన్న మీరు

తరువాయి 2వ పేజీలో...



# దమ్ముంటే అసెంబ్లీకి రా..

మొదటి పేజీ తరువాయి...

**ప్రజలకు పంగనామాలు పెట్టారు..**

దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతోపాటు అనేక హామీలు ఇచ్చి ప్రజలకు పంగనామాలు పెట్టిన చరిత్ర కేసీఆర్‌ది అని సీఎం రేవంత్ ఆరోపించారు. అందుకే ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. "నువ్వు అసెంబ్లీకి వస్తే అన్నీ మాట్లాడకుందాం. అడిగిన లెక్కలన్నీ చెబుతా. మేము మాట తప్పం.. మడమ తిప్పం. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాం. నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆరు నెలల్లోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. పదేళ్లలో బీఆర్ఎస్ ఇవ్వలేనన్ని ఉద్యోగాలు ఏడాదిలోనే ఇచ్చాం" అని సీఎం అన్నారు. వీటన్నింటిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని చెప్పారు. తమ నేత రాహుల్‌గాంధీ 'భారత్ జోడో' యాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టి తొలిసారి బీసీల లెక్కలు తేల్చామన్నారు. కులగణన నివేదిక శనివారం రానుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికతో పాటు కులగణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు.

**రాఖీ సావంత్‌కూ లైక్‌లు వస్తాయి..**

కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల నోటు లాంటివారని, కాలం చెల్లిన నోట్లను జేబులో పెట్టుకుని తిరుగుతామా? అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను తెలంగాణ సమాజంలో అడిగేటోళ్లే లేరని, ఫామ్‌హౌసలో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మారలేదని విమర్శించారు. "సోషల్ మీడియాలో కేసీఆర్‌కు, నాకు పోటీ పెడితే.. నాకంటే కేసీఆర్‌కు ఎక్కువ లైక్‌లు వచ్చాయంటున్నారు. కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్.. సోషల్ మీడియా, టిక్‌టాక్‌లో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. దీనినిబట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో సల్మాన్‌ఖాన్‌కు, రాఖీ సావంత్‌కు సోషల్ మీడియాలో పోటీ పెడితే.. రాఖీ సావంత్‌కే ఎక్కువ లైక్‌లు వచ్చాయి. అంతమాత్రాన సల్మాన్‌ఖాన్ గొప్పనటుడు కాకుండా పోతారా? ఆయన (కేసీఆర్) పెద్దమనిషి. ఆయన్ను నేను ఏమీ అనడం లేదు. ఊరిమీద పడి అరుస్తున్న తన అల్లుడిని, కొడుకును కంట్రోల్‌లో పెట్టుకోవాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**విద్యారంగానికి అధిక ప్రాధాన్యం..**

విద్యారంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాల 150 ఏళ్ల వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం తన భాగ్యమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావుతోపాటు రాజకీయ ఉద్దండులు మర్రి చెన్నారెడ్డి, యూపీ మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాసరావు, పౌరహక్కుల సంఘం నేత హరగోపాల్ వంటి ప్రముఖులు చదువుకున్న పాఠశాల చరిత్ర ఎంతో ఘనమైనదని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనే విషయాన్ని తాను బలంగా నమ్ముతానని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే ఈ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ బడ్జెట్ రూ.21 వేల కోట్లకు పెంచామని, గతంలో ఏడు శాతం ఉండగా 11 శాతానికి తీసుకువచ్చామని తెలిపారు. రాబోయే రోజుల్లో 15 శాతం కేటాయిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించే విషయంపై ఉపాధ్యాయులు కొంత ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎవరిపైనా ఆరోపణలు చేయడం లేదంటూనే.. లోపాలను సవరించుకుందామన్నారు. "విద్యారంగంలో గణాంకాలు చూసినపుడు చిన్న చిన్న అంశాలు ఆశ్చర్యం, బాధ కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది పిల్లలు చదువుతుండగా, 12,500 ప్రైవేటు స్కూళ్లలో 30 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు స్కూళ్లలో చదువు చెప్పే టీచర్లు మీ కంటే గొప్పగా చదువుకున్నవారు కాదు. కానీ, ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల ఫలితాలు చూసినపుడు బాధ వేస్తుంది. ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఈ విషయంలో ఆలోచించాలి. పాఠశాలలు అయిపోయిన తరువాత విద్యార్థుల టాలెంట్ వెలికితీసి.. మేలి రత్నాలను తయారు చేయాలి." అని సీఎం అన్నారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీని ఆదర్శవంతంగా తీర్దిదిద్దుదామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పాఠశాల గొప్పదనాన్ని తన దృష్టికి తీసుకురావడంతో అభివృద్ధి కోసం రూ.16 కోట్లను మంజూరు చేశానని తెలిపారు.

**క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు..**

జాతీయోద్యమ సమయంలో యువత కోసం మహాత్మాగాంధీ 1921-31 వరకు యంగ్ ఇండియా పత్రిక నిర్వహించారని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రారంభించామని సీఎం రేవంత్ తెలిపారు. క్రీడల్లో కూడా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. ఇక వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని సీఎం పిలుపునిచ్చారు.

**తెలంగాణ విద్యా చరిత్రలో మొగిలిగిద్ద పాఠశాల ఓ జ్ఞాపకం: సీఎం రేవంత్‌రెడ్డి**

తెలంగాణ విద్యా చరిత్రలో మొగిలిగిద్ద పాఠశాల చెక్కుచెదరని జ్ఞాపకమని సీఎం రేవంత్‌పేర్కొన్నారు. ఆ పాఠశాలను సందర్శించినప్పుడు రాష్ట్రంలోని తండాలు, గూడేలు, మారుమూల పల్లెల నుంచి విద్యావ్యవస్థను పునరుద్ధరించుకోవాలన్న తన సంకల్పానికి ఒక స్ఫూర్తిగా అనిపించిందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 150 ఏళ్లగా విద్యా చైతన్యాన్ని వెదజల్లుతున్న మొగిలిగిద్ద పాఠశాలకు, దశాబ్దాలుగా అందుకు సహకరిస్తూ వస్తున్న ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారు.

# పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడానికే పది నెలలా?

మొదటి పేజీ తరువాయి...

దీనికి రోహత్గీ బదులిస్తూ.. స్పీకర్ నిర్ణయానికి సంబంధించి సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గతంలోనే స్పష్టమైన తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ తగు నిర్ణయం తీసుకోవడానికి ఎమ్మెల్యేలకు నిర్ణీత సమయం ఇవ్వాలని ఆ తీర్పులో స్పష్టంగా ఉందన్నారు.

దీనిపై జస్టిస్ గవాయ్ మళ్లీ స్పందిస్తూ.. 'ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే.. శాసనసభ పదవీకాలం ముగిసేటప్పుడు నిర్ణయం చెబుతారా? అనర్హతపై మీరు కూడా మహారాష్ట్ర స్పీకర్ చెప్పినట్టే నిర్ణయాన్ని వెల్లడిస్తారా?' అని అసహనం వ్యక్తం చేశారు.

**ఒక్క ఫోన్ చేస్తే సరిపోదా? హైదరాబాద్ వెళ్లి రావాలా?**

పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవటానికి ఎంత సమయం పడుతుంతో అసెంబ్లీ కార్యదర్శిని కనుక్కొని చెప్పండి అంటూ జస్టిస్ గవాయ్.. రోహత్గీని ఆదేశించారు. రెండు వారాల సమయం ఇవ్వాలని రోహత్గీ విజ్ఞప్తి చేయగా, 'ఈ విషయం మాట్లాడడానికి మీరు హైదరాబాద్ వెళ్లి రావాల్సిన అవసరం లేదు కదా? ఒక్క ఫోన్ చేస్తే సరిపోతుంది?' అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు విచారించనున్న కేసుల జాబితా ప్రకారం ఈ కేసు ఫిబ్రవరి 10న మరోసారి విచారణకు వచ్చే అవకాశముంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఫిరాయింపులకు పాల్పడిన మరో ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాషగౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీలపైనా అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని కోరుతూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ఇదే ధర్మాసనం ఎదుట సోమవారం విచారణకు రానుంది.

# కోడ్ సాకుతో భరోసా ఆపే కుట్ర

మొదటి పేజీ తరువాయి...

ఆ కుటుంబాల శోకాన్ని కనీసం పట్టించుకోకుండా మీ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టమొచ్చినట్లు ఎలా మాట్లాడతారు..?" అని సంజయ్ ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు మాని ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సూచించారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంజయ్ ఆరోపించారు. రైతు భరోసా ఇప్పటికేకొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపించేందుకుకూడా సిద్ధమని తెలిపారు.ఎన్నికల కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

**వారంలోపే రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన..**

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షుల ఎన్నిక కొలిక్కి వచ్చింది. 27 జిల్లాలకు పార్టీ కొత్త అధ్యక్షుల పేర్లు ఖరారయ్యాయి. పార్టీ సంస్థాగత నియమావళికి అనుగుణంగా శనివారం నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆదివారం కొత్త అధ్యక్షులపై ప్రకటన వెలువడనుంది.

# పన్ను వసూళ్లలో తెలంగాణ నెం.1

మొదటి పేజీ తరువాయి...

అమలు చేస్తున్న ప్రాజెక్టు ఆసియాలోనే ప్రప్రథమమని ఆర్థిక సర్వే తెలిపింది. అంతేకాక భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ప్రవేశపెట్టిన ఐ-డ్రోన్ ప్రాజెక్టు కింద డ్రోన్ల ద్వారా తెలంగాణలో టీబీ నమూనాలను రవాణా చేస్తున్నారని తెలిపింది. మహిళల్లో యాజమాన్య స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ఎలా దోహదపడుతుందో చెప్పేందుకు తెలంగాణలో అమలు చేస్తున్న వీ-హబ్ (విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ హబ్) చక్కటి ఉదాహరణ అని సర్వే ప్రశంసించింది. తెలంగాణలో ప్రథమంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా యజమానులకు ఇన్‌క్యుబేటర్ ఏర్పరిచారని వెల్లడించింది. దీనివల్ల వారికి సాంకేతిక, ఆర్థిక, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో అవకాశాలు లభిస్తాయని తెలిపింది.

కాగా, చైనా తర్వాత అత్యధిక పరిమాణంలో సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్ అని.. 13 రాష్ట్రాల్లో 87 శాతం సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయని, వీటిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయని సర్వే పేర్కొంది. దేశంలో 2016-21 సంవత్సరాల్లో వ్యవసాయ భూములకు సాగునీటి వసతి పెరిగిన రాష్ట్రాల్లో తొలి మూడు స్థానాల్లో పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఉండగా.. తెలంగాణ నాలుగో స్థానంలో ఉందని తెలిపింది. రాష్ట్రంలో 86 శాతం భూములకు సాగు నీరందుతోందని సర్వే వెల్లడించిందిది. ఉత్పాదకత, పరిజ్ఞానం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే వ్యవసాయ విస్తరణ విద్యా కేంద్రాలు తెలంగాణతో పాటు హరియాణా, గుజరాత్, అసోంలలో పనిచేస్తున్నాయని చెప్పింది. విద్యార్థులు ఒకరి నుంచి మరొకరు నేర్చుకునే ప్రేరణ విద్యా నమూనాలు శిక్షణా ఫౌండేషన్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయని ఆర్థిక సర్వే వెల్లడించింది.

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు ట్రాన్స్ జెండర్ మద్దతు



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 31

స్థానిక శిల్పి నగర్ నందు మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ట్రాన్స్ జెండర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ట్రాన్స్ జెండర్ జిల్లా నాయకులు సనా మాలిక్ లు మాట్లాడుతూ..... దేశంలోనే పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ నుండి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ తెలుగు రాష్ట్రాలల్లో ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వితంతు వృద్ధ పెన్షన్, బియ్యం పెంపు, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ల ఏర్పాటు, వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను పేదలకు అందించి పెట్టినటువంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మందకృష్ణ మాదిగ అన్న అని చేశారు. సమాజంలో మాలాంటి ట్రాన్స్ జెండర్లకు కూడా రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని మాట్లాడే ఏకైక వ్యక్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న అన్నారు. జనాభా కనుగుణంగా రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను సమానంగా పెంచాలని డిమాండ్ చేపట్టే ఫిబ్రవరి 7 న సంకన డప్పులతో మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో మా ట్రాన్స్ జెండర్స్ హైదరాబాద్ కదులుతున్నామని, మాతోపాటు ఇతర ప్రాంతంలో ఉన్న ట్రాన్స్ జెండర్స్ కూడా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పోరాటంలో భాగమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జండర్స్ బానోత్ స్వీటి,హేమ , కల్యాణి, గంగోత్రి, స్వాతి, శ్రవంతి, కోట ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందేలా చర్యలు

- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి
- యువతకి స్వయం ఉపాధి అందేలా రుణాలను సత్వరం మంజూరు చేయాలి
- బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



పెద్దపల్లి,జనవరి 31:(ప్రజా కలం ప్రతినిధి)బ్యాంకింగ్ సేవలు జిల్లాలోని ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ,బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని,జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102శాతం ఉందని,జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని,పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని,వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు.రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సోమ్ము జమ జరిగినా రైతులకు అందించడంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని,ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు.దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని,ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు.ఆధార్ తప్పులు,ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు.వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యంలో 79% చేరుకున్నాం అని,ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు.ఎం.ఎస్.ఎం. ఈ లకు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని,అర్హులైన యువతకు రుణాలు మం జూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సర ంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు,మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు.స్వశక్తి సంఘా లకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.మహిళా సంఘాల రుణాలలో ఎన్.పి.ఏ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని,స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల,ముద్రా రుణాల కింద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మూడు కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు.యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని,ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.పి.ఎం.ఎఫ్.ఎం.ఈ ను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని,ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని,బ్యాంకు మేనేజర్ వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చారు.ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని,రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91లక్షల రుణం పంపిణీ చేశామని,మత్స్య శాఖ ద్వారా 81మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ ఇన్ ఫ్రా,ఎఫ్.పి.ఓ,పశుసంవర్ధక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది భారాసానే..



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 ( ప్రజా కలం)

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది గత పాలకులేనని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండిపడ్డారు. మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల భవిష్యత్తు అగాధంలోకి నెట్టి అవినీతి పునాదులపై ఫామ్ హౌస్ లు నిర్మించుకున్న కల్వకుంట్ల కుటుంబామా కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా దళితున్నే చేస్తానని హామీ ఇచ్చి దళితులను దగా చేసిన కుటుంబం కుటుంబం ఆ రోజు నుంచి మోసాలను ప్రారంభించి దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు కేజీ టు పీజీ అంటూ విద్యార్థులను మోసం చేశారని ఎద్దేవా చేసారు. తెలంగాణ ప్రజలు పోరాటం చేసిందే నీళ్లు నిధులు నియామకాల కోసం అని ఉద్యోగ కల్పనంతా కేవలం కల్వకుంట్ల కుటుంబమే ఉద్యోగాలు కల్పించుకున్నదని అందులో భాగంగానే తండ్రి ఎమ్మెల్యే అయితే ఆ తర్వాత టికెట్ నీకు ఇప్పించుకున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు టిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో ఎందుకు చేపట్టలేదని, రెండవది నీళ్లు కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లు దోచుకున్నదని ఆరోపించారు. తండ్రి కూడా 100 కోట్ల కాంట్రాక్టు చేసి ప్రాజెక్టు కూలిపోవడానికి మీ కల్వకుంట్ల కుటుంబమే కారణమని లక్ష కోట్లు దోచుకున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అమ్ముకున్నాడని తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్రావును కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారన్నారు. ప్రజల ముందు చెప్పగలవా సంజయ్ అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ కడెం తదితర ఎన్నో ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చలగాటమాడుకున్నారని అన్నారు నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించినటువంటి ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని ముయించి వేసిన ఘనత మీ కల్వకుంట్ల కుటుంబానిదని మీరా రైతుల గురించి మాట్లాడేది హామీల గురించి మాట్లాడేది అని అన్నారు అలాగే దేశ స్వాతంత్ర పోరాటంలో భాగంగా ఆరోజు మహాత్మా గాంధీ స్థాపించిన టువంటి మెట్ పల్లి ఖాదీ గ్రామ ఉద్యోగ ప్రతిష్ట న్ అధ్యక్షుడిగా తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ బోర్డు కు సంబంధించిన భూములు పూడూరు కిసాన్ నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడి కారు చౌకగా అమ్ముకుని కమిషన్లు దండుకున్న కుటుంబం మీదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి మాట్లాడేదా అని జువ్వాడి కృష్ణారావు నీలదీశారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలన్నీ కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేశామని, అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామని రుణమాఫీ కూడా చేశామని వెల్లడించారు. త్వరలో మిగతా రుణాలను కూడా ప్రభుత్వం మాఫీ చేసి చూపిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఎన్నికలయ్యాక ప్రజల్ని మోసం చేసే కల్వకుంట్ల కుటుంబం కాదు కాంగ్రెస్ పార్టీ అంటే అని 2004 ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కరీంనగర్ సభలో తెలంగాణ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఇవ్వకపోయి ఉంటే మీ పరిస్థితులు ఏ విధంగా ఉండే ఒక్కసారి ఆలోచించుకోండి అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీ కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఏమిటి ఈరోజు మీ కుటుంబా ఆర్థిక స్థితిగతులు ఏమిటి ఇన్ని ఆస్తులు ఏ విధంగా వచ్చాయని ఇన్ని ఫార్మ్ హౌస్ లో ఏ విధంగా నిర్మించుకున్నారని కృష్ణారావు నిలదీశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం,మహేందర్ రెడ్డి, యామ రాజయ్య, మార్గం గంగాధర్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పూదారి నర్సాగౌడ్, మాజీ జెడ్పిటిసి కొంతం రాజం, మైనార్టీ అధ్యక్షులు ముఖీమ్, బత్తుల భరత్, గాజా రాజారెడ్డి, రాజగోపాల్, బుర్ర మహేందర్, సూరి రమేశ్, లింగారెడ్డి నాగేశ్, మల్లికార్జున్ రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, ఫిబ్రవరి 1, 2025




# అస్తవ్యస్తంగా ఓపెన్ జిమ్

## విరిగిపోయిన జిమ్ పరికరాలు - పట్టించుకోని అధికారులు.. ఇబ్బందుల్లో జిమ్ ప్రియులు



మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 31 (ప్రజాకలం): ఫిట్నెస్ ప్రియుల కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. వాటిని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడంతో కొన్ని పరికరాలు విరిగిపోయాయి. మరికొన్ని పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదు. దీంతో ఫిట్నెస్ కోసం వచ్చే జిమ్ ప్రియులకు నిరాశ ఎదురవుతుంది. గత ప్రభుత్వం పట్టణ ప్రజల సౌలభ్యం కోసం ఉచితంగా జిమ్ చేసుకోవడానికి పట్టణంలో అంబేద్కర్ పార్కులో, మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసింది. అయితే కొత్తలో అన్ని బాగానే ఉన్నప్పటికీ కొన్ని రోజుల తరువాత వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కొన్ని పరికరాలు పూర్తిగా పాడైపోయాయి. మరికొన్ని పరికరాలు మరమ్మతుకు నోచుకోకపోవడంతో సక్రమంగా పనిచేయడం లేదు. లక్షల ప్రజాధనం వెచ్చించి ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లు సక్రమంగా లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఓపెన్ జిమ్ లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. అదేవిధంగా ఓపెన్ జిమ్ ల వద్ద వాచ్ మెన్ లేదా సెక్యూరిటీని ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ప్రజాధనం వృధా చేయడం సరికాదు**
**- బొడ్ల నాగేష్, బీజేపీ టౌన్ ఉపాధ్యక్షుడు, మెట్ పల్లి**

పట్టణ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ల నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. లక్షల ప్రజాధనాన్ని అధికారులు నిర్లక్ష్యం చేసి వృధాగా మారుస్తున్నారు. ఎంతో మంది ఈ ఓపెన్ జిమ్ లను వినియోగిస్తూ ఉంటారు. అయితే సక్రమంగా పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మరమ్మత్తు లు చేయించాల్సిన అవసరం ఉంది.



**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం**
**టీ మోహన్, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్**

పట్టణంలో ఓపెన్ జిమ్ ల పరిస్థితి మా దృష్టికి వచ్చింది. అయితే



నిర్వహణ చేయడానికి అవసరమైన నిధులు వెచ్చించడానికి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తాం. స్వయంగా జిమ్ లను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులను త్వరలోనే చేయిస్తాం. పట్టణ ప్రజలను ఓపెన్ జిమ్ లను వినియోగించుకొని ఫిట్నెస్ పై దృష్టి సారించాలి. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికితీసుకువచ్చి పరిష్కరించుకోవాలి.

## భౌతిక రసాయన శాస్త్రము పై ఆసక్తిని పెంచుకోవాలి

### మండల విద్యాధికారి మేకల చంద్ర శేఖర్



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం) భౌతిక రసాయన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుకొని ఆ సబ్జెక్టు ను ఎంత బాగా చదివితే వారు భవిష్యత్తులో మంచి ఇంజనీర్లు, డాక్టర్లు కాగలరని మెట్ పల్లి మండల విద్యాధికారి చంద్ర శేఖర్ విద్యార్థులకు సూచించారు.ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మెట్ పల్లి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని విద్యా వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెట్ పల్లిలో నిర్వహించిన ఈ పోటీలో జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలకు చెందిన హిమకర్ ప్రథమస్థానం, వెల్లులకు చెందిన సత్యనారాయణ, మెట్లా చిట్టాపూర్ కు చెందిన వినాయకుడు విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందరరావు, ఎఫ్ పి ఎస్ టి అధ్యక్షులు రవీందర్, కార్యదర్శి నరసింహచారి,ఉపాధ్యక్షురాలు మమత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలి

### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల జనవరి 31(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

శుక్రవారం రోజున బీర్పూర్ మండలంలోని మంగేల గ్రామంలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదులను, పడక బెడ్లను వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్



ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన బియ్యం ముడి సరుకులు నాణ్యమైనవి అందించాలి సూచించారు. అలాగే నూతన డైట్ మెనూ ప్రకారం భోజనం రోజూ వారి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని డ్రైనేజీ సమస్య ను పాఠశాల ఉపాధ్యాయురాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ కావాల్సిన మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో కాని , భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన రాదని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో, మధు సుధను, జిల్లా విద్యా అధికారి రాము,ఎమ్మార్వో,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన బడే నాగజ్యోతి

మంగపేట జనవరి 31(ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండలం దోమెడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏండి గౌస్ తమ్ముడు అయినా ఎండీ సర్దార్(35 ) అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి



పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి వీరి వెంట మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దోమెడ గ్రామ కమిటీ అధ్యక్షులు కొమరం లక్ష్మయ్య,పాక్స్ డైరెక్టర్ కొమరం బాబురావు మేకల పుల్లయ్య,తోలెం రమేష్ కొమరం రత్తయ్య కొత్త మల్లూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగాలా సాంబులు రమేష్ కొమరం సిద్దు పూజారి సతీష్ బోడ ప్రసాద్ సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిత్యజీవితంలో భాగంకావాలి

### ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి - జగిత్యాల జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్



జగిత్యాల జనవరి 31 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అనే మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాల రవాణా శాఖ, ప్రయివేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్తులు ర్యాలీ నిర్వహించగా డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కాగా , ఎంవిఐలు రామారావు,వెంకన్న,అభిలాష్, ప్రమీల,యూట్యూబ్ ఫెమ్ గంగవ్వ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు భద్రత నిత్య జీవితంలో భాగమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇళ్ళు చేరుకోవాలన్నారు. చిన్న పొరపాటు,నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రయానికుల బాధ్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలని ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద వాహనాల డ్రైవర్లకు సూచించారు. మైనర్లు డ్రైవింగులో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. యువత దేశానికి చాలా ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారించవచ్చన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ,హెల్మెట్ పెట్టుకోకుండా,లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపరాధని రోడ్డు బాధ్రత నియమాలు పాటించాలని డీటీఓ శ్రీనివాస్ వాహనాధారులకు సూచించారు. యూట్యూబ్ ఫెమ్ గంగవ్వ మాట్లాడుతూ చిన్న పిల్లలు అమ్మ, నాన్నలను బైక్ లు కొనియ్యమని ఒత్తిడి తేవద్దని, ఎక్కువ స్పీడ్ వెళ్లి ప్రమాధాల బారినపడి తల్లి, తండ్రులకు పుత్ర శోకం మిగిల్చవద్దన్నారు. హెల్మెట్ పెట్టుకుని, వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని గంగవ్వ పేరెంట్స్ కు సూచించారు. కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థులు రోడ్డు భద్రత పాటిస్తూ వాహనాలు నడుపాలంటూ ప్లే కార్డులు ప్రధరిస్తూ జగిత్యాల పట్టణంలోనిర్వహించిన ర్యాలీ సక్సెస్ అయింది. కార్యక్రమంలో ట్రస్మా జగిత్యాల పట్టణ అధ్యక్షులు ఎడమల జగన్మోహన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్లు గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, హరిచరణ్ రావు, రాబర్ట్, భోగ రవిప్రసాద్,శ్యామ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్, సయ్యద్ ఎగ్బల్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

### - జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరణ

మంగపేట జనవరి 31 (ప్రజా కలం ప్రతినిధి)


ములుగు జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్





ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అయన అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు గట్ల రవి, రాము, ఎనబోతుల రాజు, కొండి రమేష్, సునార్కని శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు లతా ప్రేమ్ సాగర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి బలుగూరి జనార్ధన్ పాల్గొన్నారు.

## మల్లూరు గుట్ట అర్చకుని పదవిరమణ



మంగపేట జనవరి 31(ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండలంలో మల్లూరు గుట్ట శ్రీ హేమచలం శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవచార్యులు 2025 జనవరి 31నాటికీ 65 సంవత్సరాలు పూర్తి అయి పదవిరమణ పొందినారు ఆలయ అర్చకునికి శుక్రవారం ఆలయ ఈఓ శ్రవణం సత్యనారాయణ సభ ఏర్పాటు చేసి కైంకర్యం రాఘవచార్యులు ఆలయ అర్చకులు సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి అభినందనందించారు.

## చర్లపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని ఎండపల్లి ఎంపీడీవో కు వినతి

ఎండపల్లి, జనవరి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున చర్లపల్లి రహదారిపై పలు పార్టీల నాయకులు రాస్తారోకో చేశారు చర్లపల్లి గ్రామంలో 1579 మంది ఓటర్లు ఉండగా గుల్లకోట లోని 500 ఓటర్లను కలుపుకొని చర్లపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని ఎండపల్లి ఎంపీడీవోకు జక్కుల శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు ఈ



కార్యక్రమం లో పలు పార్టీల నాయకులు మొగిలి రామగిరి మల్లేష్ బట్టు రామస్వామి జెల్ల శ్రీనివాస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నట్లు జెల్ల శ్రీనివాస్ తెలిపారు.

## దళారులను నమ్మి మోస పోవద్దు

### - మెట్ పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం) రైతులు తమ పంట ఉత్పత్తులను విక్రయించేటప్పుడు దళారులను నమ్మి మోసపోవద్దని మెట్ పల్లి ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మెట్ పల్లి మార్కెట్ యార్డులో వ్యాపారస్తులు పసుపు కొనుగోళ్లను శుక్రవారం ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ పచ్చి పసుపు తీసుకురాకుండా ఎండిన పసుపును మార్కెట్ కు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. దళారులను నమ్మవద్దని వ్యవసాయ మార్కెట్లో ప్రతి రైతుకు భరోస ఉంటుందని, ప్రతి రైతు వ్యవసాయ మార్కెట్లో విక్రయించి లాభాలు పొందాలని అన్నారు.

పసుపు కొనుగోలు ధర కాడిరకం పసుపు 12666.వేల రూపాయలు గోలరకం పసుపు 10666. వేల రూపాయలు చూర రకం పసుపు 10122 . వేల రూపాయల



పలికిందన్నారు.

కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి డైరెక్టర్లు పుల్లూరి నవీన్ కుమార్,సంగు గంగాధర్, కటిపల్లి అనంతరెడ్డి వ్యాపారస్తులు జెట్టి లింగం మహజన్ నర్సింలు, సామ బుచ్చయ్య, పుల్లూరి రాములు, ఎలిమి రవి, పుప్పాల చిన్న అంజయ్య, గుంటుక అరవింద్, కుదుపుద్దిన్,అందే మారుతి కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ కుమార్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రజాకలం
శనివారం, ఫిబ్రవరి 1, 2025

# అన్నీ దేశాల్లోను అక్రమ వలసలే

అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి' అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభించింది. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు. అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు. తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు..ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా. ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీరైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెను సవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం. దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం. అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు. అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా. దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా. ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం) మెట్ పల్లి పట్టణం సామాజిక పోరాట యోధుడు,ప్రజా యుద్ధ నౌక,విప్లవ యోధుడు గద్దర్ విగ్రహాన్ని మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేయాలని ఎన్ ఎస్ యూ ఐ నాయకులు ఆర్ డి ఓ కార్యాలయంలో డి ఈ ఓ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,మెట్ పల్లి పట్టణ ఉపాధ్యక్షుడు సమీర్ సర్కార్, శ్రీలోక్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నివారణ, నేర చేదనే లక్ష్యంగా పనిచేయండి

**ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించండి - శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి**
**శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు భేష్ - మల్టీజోన్-1 ఐజి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి**



జగిత్యాల జనవరి 31 ( ప్రజాకలం జిల్లా ప్రతినిధి): శుక్రవారం రోజు గౌరవ మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి జిల్లాలో ఉన్న డిఎస్పి, సి.ఐ,ఎస్.ఐ స్థాయి అధికారులతో జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐజి కి పులమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల చే గౌరవవందనం స్వీకరించారు. ఈ సదర్భంగా జిల్లా ఎస్పి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు మరియు పోలీస్ అధికారుల యొక్క పనితీరు, జిల్లాలో నమోదైన కేసుల యొక్క వివరాలను ఐజిపి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన ప్రత్యేక చర్యల గురించి చర్చించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పోలీస్ అదికారులకు, సిబ్బంది ఎదురవతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని అన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలు తీసుకవచ్చే పోలీస్ అదికారులకు, సిబ్బందికి అండగా నిలుస్తానని అన్నారు. జిల్లా లో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని, జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతిభద్రతల గురించి చేస్తున్న కృషి అభినందనీయమని వారి యొక్క పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఎస్పి, డిఎస్పి లు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని,తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వలని, మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ , డిఎస్పి లు రఘు చంధర్, రాములు , రంగా రెడ్డి, మరియు డీసీఆర్ బి ,ఎస్ బి ,ఐటీ కోర్ , సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు,డీసీఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్



జగిత్యాల జనవరి 31(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుక్రవారం రోజు జిల్లా లో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ అభినదించారు. ఈ శిక్షణలో డీఎస్పీలు రఘు చందర్, రాములు, రంగ రెడ్డి,ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, వేణు సి.ఐ లు ఎస్.ఐ లు రిజర్వ్ ఎస్సై లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం)కోరుట్ల మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని శుక్రవారం అడ్మిషన్లు ఇంచార్జ్ ఖాజా మహియుద్దీన్ తెలిపారు ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన మంచి భోజనము, 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణ, పిల్లల భద్రతకు ప్రాధాన్యత, ఆటలకు మైదానం, ఆరోగ్యంతో పాటు క్రీడా నైపుణ్యం, నాణ్యమైన విద్యతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముస్లిం కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్‌లో మొదటి వచనం ఇక్రా చదువు అనే మాటతో ప్రారంభమైందని తెలిపారు. ఇది మనకు స్పష్టమైన సందేశం ఇస్తుందని, విద్య లేకుండా ఎదుగుదల సాధ్యం కాదన్నారు. ఈ రోజుల్లో ముస్లిం మైనారిటీలు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారని, సమాజం ఎదుగుతున్నా మన పిల్లలు వెనుకబడిపోవడం ఎంతో బాధాకరమన్నారు. మైనారిటీ పిల్లల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌నుయ్ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని ఉపేక్షించవద్దని, పిల్లల భవిష్యత్తు కోసం, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు, ఈ స్కూల్‌లో చేరుస్తూ, వారికి మెరుగైన జీవితాన్ని అందించాలని సూచించారు.

## జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మరమ్మత్తు పనులు వేగవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్







జగిత్యాల జనవరి 31(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మరమ్మత్తు పనులు వేగవంతం చెయ్యాలి అని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లా ప్రధాన ఆసుపత్రినీ జరుగుతున్న పలు మరమ్మత్తుల పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సెప్టిక్ ట్యాంక్, పెయింటింగ్ వర్క్స్ టాయిలెట్ , డ్రైనేజీ వాటర్ ప్లాంట్ పనుల పురోగతిని క్షేత్రస్థాయి లో పరిశీలించారు. అలాగే ప్రధాన ఆస్పత్రిలో ఎమర్జెన్సీ విభాగం , పలు వార్డులను విభాగంలో సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ విభాగం పలు వార్డుల్లోని రిజిస్టర్లను రికార్డులను పరిశీలించారు. వంటగది స్టోర్ రూమ్ బియ్యం ముడి సరుకులు కూరగాయలు నాణ్యమైనవి అందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో జరుగుతున్న సెప్టిక్ ట్యాంక్, కలర్స్ డ్రైనేజీ, టాయిలెట్స్ పనుల పురోగతి పరిశీలించడం జరిగిందని. ఈ నెల చివరి వరకు పనులను వేగవంతంగా చేస్తూ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, చిరంజీవి ఆర్ ఎం ఓ , సుమన్, ఆస్పత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## విరివిగా మొక్కలు పెంచాలి

### - మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం)ప్రతి ఒక్కరు ఇంటా, బయట విరివిగా మొక్కలు నాటాలని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం నేషనల్ హైవే రోడ్డులో ఆర్డిఓ ఆఫీస్ ఎదుట, ఆఫీస్ లోపల గుల్ మోర్, సరస్వతి మొక్కలు, టేకోమా మొక్కలు నాటి నీరు పోశారు. హరితహారం సిబ్బంది ద్వారా ఫిటింగ్ చేస్తూ సాసరింగ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలకు నీరు వేస్తూ కాపాడాలని సూచించారు. పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెట్లను కటింగ్ చేస్తూ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఇంటి లోపల ఖాళీ స్థలంలో మొక్కలు నాటి ఆ మొక్కలకు నీరు పోయాలన్నారు. వృక్షాలు మనకు ఆక్సిజన్ ను ఇస్తాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మెట్పల్లి మున్సిపాలిటీ పచ్చదనంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు



గొల్లపెల్లి జనవరి 31 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని ఇబ్రహీంనగర్ ఏం.పీ.పీ.ఎస్ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ముస్కు కిషన్ రెడ్డి ఉద్యోగ పదవీ విరమణ చేశారు.వారిని పీఆర్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నిర్మాణంలో ఉపాధ్యాయుల దే కీలక పాత్ర అని ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనివి విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్, రత్నాకర్, మండల నాయకులు రవీందర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖని ఐబీ కాలనీ రెస్టారెంట్ లో ప్రజారోగ్య అధికారుల తనిఖీలు..



గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని, ఐబీ కాలనీ లోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సిబ్బంది శ్రీకాంత్, శ్రావణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాట్లు చేయండి

### - భద్రాచలం ఐటీడిఏపీఓ బి. రాహుల్

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 31

గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకొని సమ్మక్క సారలమ్మ జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా జాతర అయిపోయే వరకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు తన చాంబర్లో వచ్చే నెలలో కరకగూడెం మండలం చిరుమల్లలో ఆదివాసి గిరిజనులు సాంప్రదాయపద్ధంగా జరుపుకునే సమ్మక్క సారక్క జాతరకు వచ్చే ప్రత్యేక పూజారుల కుటుంబాలకు మరియు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆ గ్రామం గిరిజనులు కోరినందున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని అధికారులకు సూచించారు. జాతర జరిగే సమ్మక్క సారలమ్మ గద్దెల నుండి పరిసరాల చుట్టూ విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, శానిటేషన్, మంచినీటి సౌకర్యం, భక్తులు సేద తీరడానికి టెంట్లు,







స్త్రీలు బట్టలు మార్చుకొవడానికి తాత్కాలిక శిబిరం ఎంపీడీవో మరియు గ్రామపంచాయతీ ఈవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూసుకోవాలని, దేవస్థానం కమిటీ వారి సూచనలు ప్రకారము గద్దెల చుట్టూ ఫ్లోరింగు మరియు రిపేర్లు పెయింటింగులు ఐటీడీఏ డి ఈ ,ఏ ఈ లు తగు ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే పార్కింగ్ ప్లేస్ %డ% బందోబస్తు పోలీస్ శాఖ వారు చూసుకోవాలని, వైద్యశాఖ తరఫున మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, టెంపరరీ టాయిలెట్లు మరియు స్నానాలకు షవర్ బాత్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్ మరియు మంచినీటి సౌకర్యం చాలా కట్టుదిట్టంగా చేయాలని, వైద్యశాఖ తరఫున అన్ని రకాల మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవా లని అన్నారు. వారం రోజులు జరిగే ఈ జాతర అధికారులం దరూ సమన్వయంతో ఉండి విజయవంతంగా జరిగేటట్లు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగ ప్రసాద్, ఎంపీడీవో దేవర ప్రసాద్, విద్యుత్ శాఖ ఏడి వేణు, డి ఈ మధుకర్, ఏఈ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య ను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు..

### - తీర్పు వెల్లడించిన ఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు



గోదావరిఖని, జనవరి 31(ప్రజాకలం ప్రతినిధి)

కట్టుకున్న భార్యను హత్య చేసిన కేసులో నిందుతునిపై నేరం రుజువు కావటం తో జూలపల్లి కి చెందిన కోల తిరుపతి కి జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి కి చెందిన కన్నం స్వరూప ను 22 సంవత్సరాల క్రితం జూలపల్లి గ్రామానికి చెందిన కోల తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు.తర్వాత వీరికి కుమారుడు పవన్,కుమార్తె శృతి ఉ న్నారు.ఐతే కొల తిరుపతి కి వివాహమై 23 ఏండ్లుగా గడిచిన నిత్యం స్వరూప ను శారీరకంగా వేధిస్తూ కొట్టేవాడు.ఈ క్రమంలో నవంబర్ 6-2020 లో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తిరుపతి తన భార్య స్వరూపను దిండుతో శ్వాస ఆడకుండా చేసి హత్య చేశాడు.దీంతో మృతురాలి సోదరుడు కన్నం రాజేందర్ పిర్యాదు మేరకు అప్పటి కమాన్ పూర్ ఎస్ఐ శ్యామ్ పటేల్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా, అప్పటి గోదావరిఖని-2వ టౌన్ సీఐ కె.లక్ష్మీనారాయణ గోదావరిఖని కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానంలో ఈ కేసు విచారణ జరుగగా ప్రాసిక్యూషన్ తరుపున కమాన్ పూర్ కోర్ట్ కానిస్టేబుల్ అశోక్,కోర్ట్ లైజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్ టూ టౌన్ ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యంలో 16 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా కోర్ట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలు వినిపించగా నిందితునిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు నిందితుడైన కోలా తిరుపతి కి జీవిత ఖైదు తోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు.నేరస్థునికి శిక్ష విధించటంలో కృషి చేసిన పోలీస్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్,డీసీపీ చేతన,గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీ మడత రమేష్ అభినందించారు.

## రామగుండం మున్సిపల్ పరిధి లో చీకటి ప్రదేశాలు లేకుండా చర్యలు

### - ప్రత్యేక అధికారి (జిల్లా కలెక్టర్) కోయ శ్రీహర్ష
### - కోటి 30 లక్షలతో 300 విద్యుత్ స్తంభాలు, 2 వేల లైట్లు ఏర్పాటు
### - మార్చి 31 నాటికి త్రాగు నీటి సరఫరా మరమ్మత్తు పనులు పూర్తి
### - పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లించాలి

గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి)

ఫిబ్రవరి 15 నాటికి రామగుండం మున్సిపల్ పరిధిలో ఎక్కడ డార్క్ స్పాట్ (చీకటి ప్రదేశం) లేకుండా చర్యలు చేపట్టామని రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి (జిల్లా కలెక్టర్) కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి పలు అంశాల పై కలెక్టర్ ఒక ప్రకటన పేర్కొన్నారు. రామగుండం నగరంలో ఎక్కడ చీకటి ప్రదేశం లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కోటి 30 లక్షల రూపాయల ఖర్చు చేసి రామగుండం నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 300 విద్యుత్ స్తంభాలు 2 వేల లైట్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఫిబ్రవరి 15 వరకు ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టామని అన్నారు. కోటి 30 లక్షలు రూపాయలు ఖర్చు చేస్తూ



నగరంలో ఉన్న నీటి లీకేజిల, ట్యాంకుల బోర్ వెల్స్ రిపేర్లు చేస్తున్నామని, నీటి సరఫరా సజావుగా నిర్వహించేందుకు లెవల్ ఇండికేటర్లు తెప్పిస్తున్నామని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు 7 కోట్ల 80 లక్షల వరకు ఉన్నాయని , వీటిని ప్రజలు మార్చి 31 నాటికి చెల్లించాలని కలెక్టర్ కోరారు.

## మెట్ పల్లిలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం)జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల





సందర్భంగా ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, శ్రీనివాస్ అభిసారిక హాస్పిటల్ డాక్టర్ రాజా రత్నాకర్ మెట్ పల్లి ప్రమాద రహిత డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ విధి నిర్వహణలో భాగంగా బాధ్యతగా డ్యూటీ చేస్తూ మన డిపోను జీరో పర్సెంట్ యాక్సిడెంట్ ఫ్రీ డిపో గా తీర్చిదిద్దాలన్నారు. డాక్టర్ రాజా రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ఎలాంటి ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతత ఏకాగ్రతతో డ్యూటీ చేసినట్లయితే తప్పకుండా ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో డ్రైవర్లు కండక్టర్లు సూపర్వైజర్లు ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది, ఎస్ టి ఐ ప్రమీల, ఐ ఆర్ కె,సూపరిండెంట్ పవన్, ఎస్ డి ఐ శేఖర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిడికె వన్ ఇంక్లైన్ లో పదవి విరమణ చేసిన ఉద్యోగి ని సన్మానించిన అధికారులు

### - పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు





గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి)
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జనరల్ మజ్దూర్ లైసెట్టి మల్లయ్య ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం యాజమాన్యం గని పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గని మేనేజర్ రమేశ్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎగ్బాల్ షరీఫ్ మల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి వన్ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎ.సురేష్, నాయకులు నేరేళ్ళ తిరుపతి, గన్నెర్ల చెంద్రయ్య, నరేశ్, ఏగోళపు శంకర్, కొప్పుల లింగయ్య, సర్దార్, సంపత్ రావు తదితరులు పాల్గొని మల్లయ్య దంపతులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలపడం తో పాటు వారి యొక్క శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యం గా ఉండాలని పేర్కొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం



గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జి 1జియం కార్యలయం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సింగరేణి సంస్థ సి%డ%ఏం.డి శ్రీ ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ సి ఎం డి సలహాదారు (ఫారెస్ట్రీ) పర్ గైన్ అన్ని ఏరియాల జియంలతో మరియు జియం సిపిపి, జియం ఎస్టేట్, జియం ఎన్విరాన్మెంట్, జియం పారేస్ట్, అన్ని ఏరియాల ఎస్టేట్, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానించబడిన అటవీ భూమి మళ్లింపులు, అటవీ, పర్యావరణ క్లియరెన్స్ మొదలైన వాటికి సంబంధించిన వివిధ పనులను ఈ విడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జి.1 యస్.ఓ.టు జియం శ్రీ గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, డిజియం ఎస్టేట్ కుమార స్వామి, డిజియం పారేస్ట్ కర్ణ, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవలు..

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు..

గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి)
రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా గోదావరిఖని బస్ డిపోలో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం ట్రాఫిక్ సిఐ, ఎం వి ఐ అండ్ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, బస్సు నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనం నడప రాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ డ్రైవర్లను అభినందించారు.





## సింగరేణి లో మారు పేర్లు డిపెండెంట్ల ఉద్యమానికి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ మద్దతు..

### - ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద పరిష్కరిస్తే 500 మందికి పైగా కుటుంబాల్లో వెలుగు నిండుతుంది - మద్దెల దినేష్

గోదావరిఖని, జనవరి 31: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి లో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయాలని, మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు స్వంత పేరు తో ప్రత్యేక కేసుగా పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలు ఇవ్వాలని దాదాపు 500మందికి పైగ కార్మికుల పిల్లలు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడం దురదృష్టకరం అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్దెల దినేష్ మాట్లాడుతూ.. మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు ఏ ఉద్యమం చేసిన వారికి మా పూర్తి మద్దతు ఉ ంటుందన్నారు. సింగరేణిలో గత నలభై ఏళ్ళ క్రితం బొగ్గు గనుల్లో ప్రతి రోజు గని ప్రమాదాలు జరిగి ఎంతో మంది కార్మికులు తమ ప్రాణాలను కోల్పోతున్న తరుణం లో ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా అసలు వ్యక్తులు బాయిపని చేసేందుకు భయపడితే వారి పేరు పై ఇతరులు ముందుకు వచ్చి ప్రాణాలను లెక్కచేయకుండా అసలు వ్యక్తుల యొక్క ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా ఉ ద్యోగాలు పొందారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వీరంతా సింగరేణి లో ముప్పై నుంచి నలబై ఏళ్ళ పాటు తమ ప్రాణాలను లెక్కచేయకుండా మారుపేర్ల పై సిం గరేణి అభివృద్ధి కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. మారుపేరు కల్గిన కార్మికులు తమ ఆరోగ్యాలు బాగా లేనందున వారు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకుంటే మెడికల్ ఇన్వాలిడేషన్ ఐనారని, కొంత మంది మరణించారని ఆయన పేర్కొన్నారు. అటువంటి వారికి వారి పిల్లలకు కారు ణ్యం కింద ఉద్యోగాలు ఇవ్వాల్సిన యా జమాన్యం వారికి న్యాయం చేయకుండా రిటైర్డ్ ఉద్యోగులను దొంగలు గా చూడడం, విజిలెన్స్ పేరుతో వారి పిల్లలను అనేక ఇబ్బందులకు గురి చేయడాన్ని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం మారుపేరు కల్గిన కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇట్టి సమస్యను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెసు పార్టీ కి అధికంగా ఎమ్మెల్యే స్థానాల్లో గెలిపించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇంత వరకు సింగరేణి లో మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ ల సమస్యను పరిష్కరించడం లో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్లు తమ సమస్యల్ని అధికారులకు తెలియజేస్తామంటే అరెస్టులు చేసి వారిని బయబ్రాంతులకు గురి చేయడం సబబు కాదన్నారు ఇప్పటికైనా కోల్ బెల్ట్ శాసన సభ్యులు స్పందించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి సింగరేణి లో మారు పేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు వెంటనే ఉ ద్యోగాలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ల కు మద్దతు తెలిపి వారితో కలిసి ఆందోళన కార్యక్రమాలతో పాటు కోల్ బెల్ట్ ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 500 కుటుంబాలకు పైగా ఏళ్ల తరబడి ఉ ద్యోగాల కోసం ఎదురుచూస్తున్నరని, వీరేమీ అక్రమ విధానాల్లో ఉద్యోగాలు ఇప్పించాలని కోరడం లేదన్నారు. వారసత్వంగా రావాల్సిన ఉద్యోగాలు కేటాయించాలని కోరుతున్నా సింగరేణి యాజమాన్యం కు మనస్సు కరగడం లేదు. పాలకులు మారుతున్నా ఇచ్చిన హామీని నెరవేర్చాలన్న ఆలోచన రాకపో వడంతో వందలాది కుటుంబాలు ఆవేదనలో మగ్గుతున్నారన్నారు. ప్రభత్వం తలుచుకుంటే ఈ ఒక్క నిర్ణయంతో 500 పైగా ఉద్యోగాలు వస్తాయి అని పేర్కొన్నారు. మెడికల్ ఇన్వాలిడ్ అయి ఏళ్లు గడుస్తున్నా వారసులకు ఉద్యోగాలు ఇచ్చే సమయంలో కొర్రీలు పెట్టటం సరికాదని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అలియాస్ పేర్ల కారణంగా ఉ ద్యోగాలకు నోచుకుని వారు సింగరేణి వ్యాప్తంగా 500 మంది కి పైగా ఉ ంటారని, అయితే, చిన్నచిన్న కారణాలతో వీరి నియామకాలకు నివేదిక ఇవ్వడంలో విజిలెన్స్ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు, ఫలితంగా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతుండగా.. ఈ జాప్యంతో కొందరు పిల్లలకు కుదిరిన పెళ్లిళ్ల సైతం నిలిచిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన చెందారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద పరిష్కరిస్తే 500 మందికి పైగా కుటుంబాల్లో వెలుగు నిండుతాయనే విషయాన్ని యజమా న్యం గుర్తించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలు పరిష్క రించే ఐఆర్‌పీఎం,వెల్ఫేర్ వింగ్‌లతో సమీక్షిస్తే ఇలాంటి కార్మికుల సమస్య పరిష్కరించొచ్చని అయినా విచారణను విజిలెన్స్‌కు ఇవ్వడం సరికాదని, మెడికల్ అన్‌ఫిట్ అయిన నాటి నుంచి కార్మికుడికి సగం జీతం ఇవ్వాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అలియాస్ అంశాన్ని త్వరగా పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని దినేష్ హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలపై దృష్టి సారించాలి

- జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ
- లింగ నిర్ధారణ చట్టంపైన అవగాహన సదస్సు

జూలపల్లి,జనవరి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజంలో ఆడ పిల్లల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు.మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహిళా సాధికారత కేంద్రం



ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ,అస్పృశ్యత,బాలల హక్కుల చట్టాలు,మహిళల హక్కులు, అలాగే బేటీ బచావో బేటీ పడావో,అంగన్వాడీ సేవల గురించి ప్రజలకు వివరించారు.బాల్య వివాహాలను అరికట్టాలని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని,చైల్డ్ హెల్ప్ లైన్,సఖి సేవలు,సీనియర్ సిటిజన్స్,పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం,బుతు క్రమం,సైబర్ నేరాలపై,మాదక ద్రవ్యాలు,అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు.ఈ సదస్సులో వైద్యాధికారులు సంపత్ రెడ్డి,సీహెచ్ఓ. కలీముద్దీన్,ఆరోగ్య పర్యవేక్షకులు వసంత,ఏఎన్ఎం లు శారద,సరిత,రమాదేవి,విత,ఆశ వర్కర్లు,అనుబంధ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూకబ్జాల పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి- కట్ట మహేష్



గొల్లపల్లి జనవరి 31 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో కొందరు రేకుల షెడ్డు,ఇండ్లు నిర్మిస్తున్నారు.వాటిని బిజెపి మండల అధ్యక్షుడు మహేష్ పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ఉన్న వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమే గాని అగ్ర వర్ణాల కు సంబంధించిన అక్రమ నిర్మాణాల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పేదలపై అధికారులు చర్యలు తీసుకోవడం పై తీవ్రంగా ఖండించారు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 735 , 544లో ఇల్లు లేని నిరుపేదలు గతంలో ఇల్లు కట్టుకున్నారని వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని ఖండించారు. గొల్లపెల్లి గ్రామంలో గ్రామానికి సేవ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు గ్రామ సేవకులు ఎటువంటి ఆధారం గూడు లేని పేదలు బడుగు బలహీన వర్గాలు గుంట ప్రభుత్వ భూమిని చదును చేసుకుని రెండు రూములు గల షెడ్డును ఏర్పాటు చేసుకుంటే సంబంధిత అధికారులకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు పేదలు కబ్జాదారులు గా కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు అదే సర్వేనెంబర్ 735లో అగ్రవర్ణాలు ధనవంతులు అంగబలాన్ని అర్ధబలాన్ని ప్రదర్శిస్తూ కొన్ని కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఫంక్షన్ హాల్ మామిడి తోటలు అక్రమ నిర్మాణాలు చేసుకున్న వాళ్ళు ఈ ప్రభుత్వ విప్ కు అధికారులకు భూఖబ్జా దారులుగా కనిపించలేదా అని ప్రశ్నించారు మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు గతంలో నిర్మించుకున్నటువంటి పేదల ఇండ్లకు పక్కా పట్టాలను ఇచ్చేవరకు పేదల పక్షాన పోరాటం చేస్తానని తెలియజేశారు పేదల ఇండ్లను ముట్టే ముందు ప్రభుత్వ భూమి 735లో ఉన్నటువంటి అక్రమ నిర్మాణాలను మామిడి తోటలను తొలగించాలని హెచ్చరించారు స్థానిక నాయకుడు పేదలకు మాయ మాటలు చెప్పి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని డబ్బులు వసూల్ చేస్తు మోసం చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యా ప్రమాణాలు పెంచడం పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతిరోజు ఒక పాఠశాలను తనిఖీ చేయాలి
- పెద్దపల్లి,ఓదెల మండలం కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి 31:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడం పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 36 కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో,14 మండలాల ఎంఈఓ లు,పెద్దపల్లి ఓదెల మండలం ప్రాథమిక,ప్రాథమికోన్నత హెడ్మాస్టర్లతో ఎఫ్.ఎల్.ఎన్.మిడ్ లైన్ టెస్ట్ ఫలితాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాఠశాలల సమర్థ



నిర్వహణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పటిష్ఠ పర్యవేక్షణతోనే సాధ్యమవుతుందని అన్నారు.పాఠశాలల్లో గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణ గురించి కీలకమైన సూచనలు కలెక్టర్ అందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ లలో రాసి,చదివే సామర్థ్యాలను పెంచాలని,గణితం లో కనీస సామర్థ్యం ఉండేలా దృష్టి సారించాలని అన్నారు.కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రతిరోజు ఒక పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్






పెద్దపల్లి,జనవరి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనతరం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హాజరయ్యారు. మొదటగా పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ అవరణ నుండి ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ,సబ్ జడ్జి స్వప్నరాణి జెండాఊపి ర్యాలీ ని ప్రారంభించినారు.అట్టి ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి జెండా, మసీద్,అమర్ నగర్,అయ్యప్ప జంక్షన్ ల మీదుగా నందన గార్డెన్స్ వరకు కొనసాగించినారు.

అనంతరం అవగాహనా సదస్సును పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్,జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి,పోలీస్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలనా చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నందన గార్డెన్స్ లో ఆటో,లారీ, వ్యాన్, కార్ డ్రైవర్ లకు మరియు విద్యార్థినీ,విద్యార్థులకు రోడ్ భద్రత పై అవగాహన సదస్సు లో భాగంగా మొదట డ్రైవర్ లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.వారికి అవసరమైన కళ్ల జోళ్ళ ను ఉచితంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పెద్దపల్లి వారి సహకారంతో ఉచితంజా అందజేస్తామన్నారు.

**ప్రజా భద్రతలో రాజీ పడం**
**–పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**

ప్రజా భద్రత విషయంలో పోలీస్ శాఖ రాజీ పడబోదని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. హెల్మెట్ ర్యాలీ నిర్వహించె సమయంలో చాలా మంది వాహనదారులు మరియు కుటుంబ సభ్యులతో పరిమితికి మించి వెళుతు 90 శాతం మంది హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం గమనించడం జరిగింది అని సీపీ అన్నారు.రోడ్డు భద్రత భద్రతలో వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,వారితో పాటు ఇతరులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉందని అటువంటి వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించ వద్దని,కఠిన వైఖరి తో ఉండాలని చట్టాన్ని గౌరవించి నియమాలు పాటించినవారికే సహకారం అందించాలని తెలియజేశారు.ఇట్టి నిర్లక్ష్యపు వైఖరిలా వల్ల ప్రమాదాలు జరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికీ జరిమానాలు విధిస్తున్న ప్రజలు జరిమానాలు కడుతున్నారు కాని వారిలో మార్పు రావడం లేదు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన వారిని గౌరవ కోర్టు లో ప్రవేశపెట్టడంతో వారికీ జైలు శిక్ష,జరిమానా వాదించడంతో పాటు సోషల్ సర్వీస్ చేపించడం జరుగుతుంది అయినా కూడా వారు మరల పట్టుపడడం జరుగుతుంది.దేశంలో 90 శాతం మంది వాహనాలు వాడుతున్న వారిలో చాలా వరకు హెల్మెట్ వాడడం లేదు ప్రమాదం జరిగి చనిపోయిన సందర్భంలో హెల్మెట్ వాడకుండా తలకు బలమైన గాయం తగిలి చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. వాహనాల తనిఖీ,అవగాహనా సదస్సులలో ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రత పాటించకూడా,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే వాహనాలు సిజ్ చేస్తామని హెచ్చరించాలి అని అధికారులకు సూచించారు.ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు.ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని,రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు.ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో,దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని,ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ద వహించాలని,అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని హెచ్చరించారు.

**రోడ్డు భద్రత విషయంలో కఠినంగా వ్యవరిస్తాం**
**–పెద్ధపల్లి ఏసీపీ గజ్జి కష్ణ యాదవ్**

ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ఏ యుద్ధంలో జరగనంత ప్రాణ నష్టం మన నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలలో జరుగుతుంది అని అన్నారు.పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఇకనుండి సబ్ డివిజన్ లో రోడ్డు భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించి రోడ్ ప్రమాదాలు జరుగకుండా చూస్తామని ఎటువంటి పైరవిలకు తావివ్వమని తెలియజేశారు.

**కొత్త చట్టాలతో జరిమానాలు..శిక్షలు పెరిగినాయి**
**– లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ,సబ్ జడ్జి స్వప్నరాణి**

ప్రజలందరు చట్టం గురించి తెలుసుకుని చట్టప్రకారం నడుచుకోవాలని కొత్త చట్టాల ప్రకారం జరిమానాలు మరియు శిక్షలు పెరిగినాయని నిర్లక్ష్యంగా వ్యవరిస్తే చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ,సబ్ జడ్జి స్వప్నరాణి అన్నారు. కొత్త చట్టాల అమలులో ఎక్కడ వెనుకాడబోమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్రమైన నేరంగా పరిగణించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా వాహనాలు నడిపిన డ్రైవర్లను ఘనంగా సన్మానించినారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ వారి సహాయంతో మున్సిపల్ కార్మికులకు,పాత్రికేయులకు హెల్మెట్ లను ఉచితంగా అందజేసినారు.

**డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు**

ఈ కార్యక్రమంలో డీసీపీ పెద్దపల్లి చేతన,జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ మరియు సబ్ జడ్జి స్వప్నరాణి,అడిషనల్ డీసీపీ–అడ్మిన్ రాజు,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ,రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జానీ నర్సింహులు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,సీఐ ప్రవీణ్ కుమార్,జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఏఎంవిఐ మధు,సిబ్బంది,ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య,తహేర్,అజ్గర్, రెడ్డితోపాటు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలి




వికారాబాద్ జనవరి 31(ప్రజాకలం ప్రతినిధి )

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక పస్తులు ఉంటునమని గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగాలు అన్నారు. శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ అజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వేతనాలే నెలనెలా రావడంలేదని,ఫిబ్రవరి నెల కూడా రానే వచ్చింది. ఇది కలుపుకొంటే నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు జీతాలు రావాల్సి ఉందని అన్నారు.దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కొంత ఆలస్యమైనా ఏ నెల వేతనాలు ఆ నెల వేసింది. కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలుగా వేతనాలు వేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదని ఉద్యోగులు వాపోతున్నారు. ప్రతినెలా ఉద్యోగుల జీతాలు, ఇతర అవసరాలకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఏ నెలకు ఆ నెల సరిపడా బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్నది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఎదురుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు.సకాలంలో జీతాలు ఇవ్వాలని ఉపాధిహామీ ఉద్యోగులు కోరుతున్నారు. ప్రస్తుతం మూడు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటు కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఉద్యోగ పోతున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ లక్ష్మీదేవి,ఈసి జ్యోతి,టెక్నీకల్ అసిస్టెంట్లు భాస్కర్, జగదీశ్వర్,విష్ణు వర్ధన్ రెడ్డి,రవీందర్,శ్రీరాములు,కంప్యూటర్ ఆపరేటర్లు శ్వేత,పేంటేష్,పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి వేడుకలు

- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలలో ఎనలేని అభిమానం సంపాదించుకున్నాడు
- దళితులు, వెనుకబడిన అభ్యున్నత కోసం పోరాడిన వ్యక్తి - పినపాక మాలమహానాడు కమిటీ

ప్రజాకలం ప్రతినిధి పినపాక జనవరి 31 పినపాక మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో గద్దర్ అన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పినపాక భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టిన గద్దర్ అసాధారణ స్థాయిలో ప్రజాదరణ పొందాడు, ప్రజలను చైతన్యం చేయడంలో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎనలేని అభిమానం సంపాదించుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో గద్దర్ అన్న పాల్గొన్నారు. ముఖ్యంగా దళితులు, వెనకబడిన



కులాలు అభ్యున్నత కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్న వాళ్లందరికీ తన బలమైన మద్దతును ప్రకటించాడు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పినపాక మాలమహానాడు కమిటీ గుదిగొండ రామకృష్ణ, దాసరి రవి, చీకటి రఘు, కోడిరెక్కల రమేష్, సల్ల మోహన్, తెలి మున్నా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసిన రెండు గ్రామాల ప్రజలు

- పాతగూడూర్, రాజారాంపల్లి ఎంపీటీసీ స్థానాలను యధావిధిగా కొనసాగించాలని వినతి

ఎండపల్లి, జనవరి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలం లో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల తో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేసింది. ఈ గెజిట్ లో పాత గూడూర్, రాజారాంపల్లి గ్రామాల ను కలుపుకొని ఒక మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం గా ఏర్పాటు చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో




పాత గూడూర్, సూరారం గ్రామాలు కలిపి ఎంపీటీసీ నియోజకవర్గం ఉండేది. రాజారాంపల్లి ఎంపీటీసీ నియోజకవర్గ కేంద్రంగా ఉండగా ప్రస్తుతం ఈ రెండు గ్రామాలను కలిపి పాత గూడూర్ ఎంపీటీసీ కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించింది కాగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ రెండు గ్రామాల ప్రజలు శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పందించి పాత గూడూర్, రాజారాంపల్లి ఎంపీటీసీ నియోజకవర్గ కేంద్రాలను యధావిధిగా పాత పద్ధతి లో నే కొనసాగించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నూతన పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గ ఏర్పాటుపై ఇరు గ్రామాల ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నందున మండలంలో అలాగే కొండాపూర్ చర్లపల్లి గ్రామాల ప్రజలు కూడా వ్యతిరేకిస్తు రహదారిపై రాస్తారోకో చేసి ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు చల్లపల్లి గ్రామ ప్రజలు గుల్లకోట కొత్త రోడ్డు (ఏరియా) కలుపుకొని ఇంకో ఎంపీటీసీని ఇవ్వాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు అదనంగా 2 ఎంపీటీసీ నియోజకవర్గ కేంద్రాలను ఏర్పాటుచేసి మొత్తంగా 10 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గా లతో ఎండపల్లి మండల పరిషత్ ఏర్పాటు చేయాల్సిందేనని ఆయా గ్రామాల పలు పార్టీల రాజకీయ నాయకులు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

- ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపికలు అందజేసిన సీపీ
- అధికారులకు,సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి,జనవరి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ పాల్గొని పదవీ విరమణ



పొందుతున్న ఏఆర్ ఏసీపీ సల్వాజి సుందర్ రావు,మహిళ సబ్ ఇన్స్పెక్టర్ శారద లకు పూలమాలతో,శాలువాకప్పి సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు సల్వాజి సుందర్ రావు,మహిళ సబ్ ఇన్స్పెక్టర్ శారద శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు,ఏసీపీ గోదావరిఖని ఎం.రమేష్,ఏఓ శ్రీనివాస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వామన మూర్తి,సంపత్,ఆర్ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్,సరిత,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి,పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండలం లో పలువురిని పరామర్శించిన కొప్పుల ఈశ్వర్



ఎండపల్లి, ధర్మారం జనవరి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం కొత్తూరు గ్రామం టిఆర్ఎస్వి నాయకుడు చొప్పదండి సంతోష్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి అదే గ్రామానికి చెందిన నేరువట్ల సంజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధర్మారం మండల కేంద్రానికి చెందిన సుతారి రామన్న ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించగా మండల కేంద్రానికి చెందిన మూటపల్లి తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామ ర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విక్రేతలపై ఉక్కుపాదం మోపాలి

## - విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి నేతల ఫిర్యాదు

పెద్దపల్లి,జనవరి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో రెచ్చిపోతున్న మాదకద్రవ్యాల విక్రేతలపై ప్రభుత్వం కఠినంగా



వ్యవహరించాలని విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగం నేతలు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టరు అరుణశ్రీకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా సంయోజక్ ఠాకూర్ తారాబాయి మాట్లాడుతూ పెద్దపల్లి కేంద్రంలోని పలు టీ కేఫ్,హోటల్లలో మైనర్లు అడ్డాలు పెడుతూ యధేచ్చగా గంజాయి,సిగరెట్లు సేవిస్తున్నారని పేర్కొన్నారు.వారంక్రితం అమర్ నగరులోని ఒక హోటల్లో మైనర్లకు సిగరేట్లు విక్రయిస్తుండగా తాము అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.అయినప్పటికీ సంభందిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా గంజాయి విక్రేతల ఆగడాలకు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు.ఇప్పటికైన ప్రభుత్వం కల్పించుకొని మాదకద్రవ్యాల విక్రేతలపై కొరడా ఝులిపించాలని, మైనర్ల భవిశ్యత్తు ప్రశ్నార్ధకం కాకుండా చూడాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు.వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రఖండ సంయోజక్ మూల కవిత,సహ సంయోజక్ రంగు వాణి,శ్రీవాణి,స్రవంతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్ట్

## విద్యార్థులతో ఉపాధ్యాయులు కలసి రుచికరమైన వంటకాలను తయారు చేసిన సంస్కార్ విద్యాలయ బృందం



మెదక్ జిల్లా, జనవరి 31 ప్రజాకలం ప్రతినిధి

పెద్ద శంకరం పేట సంస్కార్ విద్యాలయ లో ప్రతీ ఏటా ట్రెడిషనల్ డే నిర్వహిస్తామని వైస్ ప్రిన్సిపాల్ కవితా, ప్రోగ్రాం ఆర్గనైజర్ మమతా తెలిపారు.. ఈ సారి కొత్తగా ఉపాధ్యాయుల మరియు విద్యార్థులకు food టవర్ నిర్వహించామని తెలిపారు..విద్యార్థులకు రంగోళి, ఉపాధ్యాయులకు ఆహ్లాద కరమైన ఆట పోటీలు నిర్వహించారు. ఫెస్ట్ లో గెలుపొందిన వారికి న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించిన మాజీ Mpp సతీమణి జంగం రేణుక మరియు శిశుమందిర్ మాతాజీలు బహుమతులు అందించారు... కార్యక్రమం లో సంస్కార్ విద్యాలయ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

# మధిర ఫిబ్రవరి 10న శివాలయం జాతరకు వేలంపాట..



మధిర జనవరి 31( ప్రజా కలం న్యూస్)

మధిర మున్సిపాలిటీ శివాలయం వేలంపాట పాడే రోజు పాడినవారు సగం పేమెంట్ చెల్లించాలి.మిగతా సగం 15వ తేదీ చెల్లించాల్సి ఉంటుంది. జాతరలో ఐటమ్స్ జాయింట్ వీల్స్ కి పెద్దలకి పిల్లలకి వంద రూపాయలు పిల్లల ఐటమ్స్ కు 50 రూపాయలు మాత్రమే.మహాశివరాత్రి జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, అధికారులు నాయకులు పత్రిక విలేకరుల సహకారం కావాలని కోరిన అధికారులు.శివాలయం వద్ద ముగిసిన అధికారుల సమీక్ష సమావేశంనోట్ ఈసారి శివరాత్రి జాతరకు ఏ విధమైన ఫ్రీ పాసులు లేవని అధికారులు సమక్షంలో నిర్ణయించడం జరిగింది. అధికారుల సమీక్ష సమావేశంలో తాహశిల్దార్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించగా సీఐ మధు,ఈవో జగన్మోహన్రావు, కమిషనర్ సంపత్ కుమార్, టౌన్ ఎస్ఐ సంధ్య, హెల్త్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్, విద్యుత్ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్బంగా జరిగే తిరునాళ్లలో పెంచిన జైంట్ వీల్ రెట్లను అధికారులు తగ్గించాలి

మధిర జనవరి 31 (ప్రజా కలం న్యూస్)

మధిర మున్సిపాలిటీ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్. మధిర మృత్యుంజయస్వామి వారి శివరాత్రి తిరునాళ్ళలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనేలా అధికారులు అన్నిరకాల సదుపాయాలు



కల్గించాలని కోరినారు. శివాలయం వద్ద సన్నాహక సమావేశంలో అధికారులు ప్రజలకు భక్తులకు ఆనందాన్ని చిన్నపిల్లలకు ఆహ్లాదన్ని కల్గించే జైంట్ వీల్ లాంటి ఆటవస్తువుల రేట్లు ప్రజలకు ఇబ్బంది కల్గించేలాగా పెద్దలకు పిల్లలకు జైంట్ వీల్ వెుదలగు వాటికీ 100 రూపాయలు పిల్లలు ఆడుకొనేవాటికి 50 రూపాయలు అని లోకల్ మీడియాలో అధికారులు చేసిన ప్రకటనను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని బెజవాడ రవి హెచ్చరించారు ఇది భక్తుల జేబులు లూటి చేసి పాటదారుల జేబులు నింపేలాగుందని అన్నారు.గత సంవత్సరంలో లాగా జైంట్ వీల్ లాంటి పెద్ద ఐటమ్స్ కి పెద్దలకు 75 రూపాయలు, పిల్లలకు 50 రూపాయలు ఉండేలాగా అధికారుల చర్యలు తీసుకోవాలని లేకుంటే అతి త్వరలో జరగబోయే వేలంపాటను సిపిఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని బెజవాడ రవి హెచరించారు.

# జిల్లా రవాణా శాఖ సభ్యులుగా మంథని సురేష్

## - నియామక పత్రాన్ని అందజేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి,జనవరి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ సభ్యులుగా మంథని సురేష్ ను నియమిస్తూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వము నుండి జారీ అయిన నియామక పత్రాన్ని మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మంథని సురేష్ కు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. పేదవాడైన,బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీలో చాలా ఏళ్లుగా చురుకుగా అంకిత భావంతో పనిచేస్తున్న తన సన్నిహితుడు మంథని సురేష్ కు జిల్లా రవాణా శాఖ సభ్యులుగా నామినేట్ చేయడం జరిగిందని అన్నారు.పని చేసే వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని అందుకు సురేష్ నియామకమే నిదర్శనమని అన్నారు. జిల్లా రవాణా సభ్యులుగా ఎంపిక కావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన పేరు ప్రతిపాదన చేసి తన నియామకానికి సహరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు,నియమించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.రవాణా శాఖ సభ్యులుగా తన వంతు బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పని చేస్తానని తెలియజేశారు.మంథని సురేష్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సొసైటి చైర్మన్ కొత్త శ్రీనివాస్,సీనియర్ నాయకులు నర్సింగారావు,పెరవెన లింగయ్య యాదవ్,అజీమ్ ఖాన్,కుదుదుల వెంకన్న,మంథని సత్యం,ఎరుకల ప్రవీణ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదూల శ్రీకాంత్,ఆరెల్లి కిరణ్ గౌడ్,ఎరుకల రమేష్ బాబు,దాది క్రాంతి,ఎరుకల సురేష్,చంద్రు విజయ్,మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యుద్ధ భేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

## ఈ సభ ఆరంభం మాత్రమే - బీసీల మంతా ఏకమైనం

**ఇక నుంచి ఓట్లు మావే... సీట్లు మావే.. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి**

**బీసీలకు 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో మొదలు పెట్టి ఎమ్మెల్యే సీట్ల దాకా...**

**6 శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేన్లు ఎందుకు.. ఈడబ్ల్యూఎస్ రిజర్వ్ షన్లను వెంటనే రద్దు చేయాలి..**

**వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో అరంభమైన యుద్ధభేరి సభ... జింకాన గ్రౌండ్ లో విజయ భేరిగా మారనుంది...**



హనుమకొండ జనవరి 31 ప్రజా కలం ప్రతినిధి

ఫిబ్రవరి 2న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధబేరి సభకు లక్షలాదిగా బీసీలు తరలి వచ్చి విజయవంతం చేయాలని,మాజీ కుడా చైర్మన్, బీసీ వరంగల్ జేఏసీ చైర్మన్, వరంగల్,ఖమ్మం,నల్గొండ నియోజక వర్గ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లును బీసీ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం సుందర్ రాజ్ యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ... గత 77 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీలపై వివక్ష కొనసాగుతుందని..ఇక వారి అటలు సాగవనే పరిస్థితికి బీసీలు చేరుకున్నారన్నారు.ఈ సభ ఆంరంభం మాత్రమేనని..హన్మకొండ రేపు నిర్వహించే రాజకీయ యుద్ధబేరి సభ...విజయ భేరి సభగా మారబోతుందన్నారు.రానున్న రోజుల్లో బీసీల ఐక్యతతో తమ సత్తా ఎంటో చూపిస్తామన్నారు.కొన్ని దశాబద్దాలుగా మాతో ఓట్లు వేయించుకుంటూ మీరు గద్దె మీద కూర్చుంటున్నారని..బీసీల మంతా ఐక్యమయ్యాయమని...ఇక నుంచి ఓట్లు మావే..సీట్లూ మావే అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో మొదలు పెట్టి, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో సైతం 50శాతం సీట్లు కేటాయించాలన్నారు. లేకపోతే బీసీలంతా ఏకమైతే మీ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. మీరు 6.2శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారు. మీరు వెంటనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని. లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆగ్రహానికి గురికకతప్పదని హెచ్చరించారు. బీసీలను తమ బానిసలుగా...సేవకులుగానే చూశారే తప్పా లీడర్లుగా గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇగ మీ ఆటలు సాగవు..మొన్నటి వరకు ఓ లెక్క ఇగ ఇప్పటి నుంచి మరోలెక్క ఉంటుందన్నారు. రేపటి భారీ బహిరంగ సభతో బీసీల సత్తా ఎంటో చూస్తారని..గతంలో బీసీలు ఊసిరికాయ మూటలు ..ఐక్యం కారనే బావనలో ఉన్నారని...కాని మీ లెక్కలు తప్పాయన్నారు. బీసీలలో వేరువేరు కులాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం బీసీలంతా ఒకే కులంగా ..అది బీసీ కులంగా ఒక్కతాటిపైకి వచ్చామన్నారు. మేం లక్ష మందితో సభ జరపాలనుకున్నాం...కానీ ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా పోలీసు అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరంగల్ లో ఆరంభమైన సభ జింకాన గ్రౌండ్ లో విజయభేరి సభగా ముగుస్తుందన్నారు. ఈ సభతో రాష్టంలో బీసీ విప్లవం రాబోతుందని తెలిపారు. బీసీ రాజకీయ యుద్ధ బేరి సభకు ముఖ్య అథితులుగా డీఎంకే పార్టీ ఎంపీ విల్సన్, ఆర్జేడీ పార్టీ ఎంపీ మిస్సాయాదవ్, ఎస్పీ పార్టీ ఎంపీ దర్మేంద్ర యాదవ్, ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, మదుసూధనాచారి, బస్వరాజు సారయ్య, తీన్మార్ మల్లన్న , సినీ యాక్టర్ సుమన్ గౌడ్ పలువురుబీసీ నాయకులు హాజరుకాబోతున్నారన్నారు. ఎమ్మెల్సీగా నన్ను ఆశిర్వదించండి

**ఉపాధ్యాయుల సమస్యలు తెలిసినవాడిగా మండిలిలో ప్రశ్నిస్తా..**

ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్నా..ఆశిర్వదించాలని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. గత 32 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో ఉన్న తనకు ఉపాధ్యాయుల సమస్యలు తెలుసున్నారు. అటు ప్రభుత్వ విద్యా వ్యవస్థ, ఇటు ప్రైవేట్ విద్యావ్యవస్థపై అవగాహన ఉన్న వ్యక్తిగా మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తుతానన్నారు. ముదిరాజు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ మాట్లాడుతూ..రాజకీయ యుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సభ తర్వత తెలంగాణలో రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పలు కుల సంఘ నాయకులు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బోనగాని యదగిరి గౌడ్ ,గిరబోయిన రాజయ్య,వేణుగౌడ్,పులి రజనికాంత్ ముదిరాజు,బుట్టి శ్యాం యాదవ్ ,మల్లేషం.నరేష్ గౌడ్,నరేందర్, శ్రీనివాస్ ,అరుణ,ఓదేలు, సోమయ్య,కనకరాజు,సురెందర్ ,శివ శంకర్ ,రాజగోపాల్,రాజమహ్మద్, కందికోండ వేణుగోపాల్ , కుమారస్వామి, తదితరులు పాల్గోన్నారుక నుంచి ఓట్లు మావే... సీట్లు మావే..

# బంగారు పాత ఆభరణాల కు మెరుగు పెట్టిస్తానని మోసం చేసిన వ్యక్తి

## - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, జనవరి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన బౌతు అమ్మాయి భర్త కొమురయ్య (లేట్) కులం నేతకాని అను మహిళ ఇంటి వద్ద పని చేస్తూ ఉండగా ఒక్క మగ వ్యక్తి వచ్చి నేను బంగారు పాత ఆభరణాలకు మెరుగు పెట్టి వాటిని కొత్తవాటిల మెరిసెల చేస్తాను అని అలాంటి పౌడర్ నా దగ్గర ఉంది అని చెప్పగా అట్టి మాటలను నమ్మిన మహిళ తన వద్ద ఉన్న పూజ మాణిక్యాలు కాళ్ళ పట్టీలు వెండి గొలుసులు ఇవ్వగా వాటిని ఆ పౌడర్ తో మెరిసెల చేసాడు. ఆ తర్వాత అతను బంగారు ఆభరణాలు ఇమ్మనగా అట్టి మహిళ తన మెడలోని 23 గ్రాముల బంగారు పుస్తెల త్రాడు ని ఇవ్వగా అతను తన వద్ద ఉన్న పౌడర్ లిక్విడ్ తో శుభ్రం చేయగా అట్టి తాడు పూర్తిగా రంగు మారిపోయింది వెంటనే ఎందుకు ఇలా జరిగింది అని అట్టి మహిళ ప్రశ్నించగా అతను నా వద్ద పసుపు లేదు, నీవు ఇంట్లోకి వెళ్లి పసుపు తీసుకురా అని అనగా అతడి మాయ మాటలు నమ్మిన ఆ మహిళ ఇంట్లోకి వెళ్లి పసుపు తీసుకురాగా అప్పటికి ఆ వ్యక్తి పుస్తెల తాడు తీసుకొని అక్కడి నుండి పారిపోగా అతడిని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినారు బాధిత మహిళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు గ్రామం లో తిరుగుతూ వ్యాపారం చేయడం కి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అనుమాన స్పదంగా ఎవరు కనిపించిన పోలీస్ వారికి డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.



# బోనకల్ ట్రాక్టర్ ప్రమాద క్షేత్రగాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల

మధిర జనవరి 31( ప్రజా కలం న్యూస్)

బోనకల్ మృతురాలి కుటుంబానికి 20 లక్షలు,గాయపడ్డ వారి కుటుంబాలకు 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ బోనకల్ సాగర్ కాల్వ సమీపంలో ఈ రోజు ఉద్యమ జరిగిన యాక్సిడెంట్ లో ట్రాక్టర్ బోల్తా పడి



ఒకరు మృతి చెంది చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు.మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతిదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ప్రమాదంలో గాయపడ్డ క్షేత్రగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి 20 లక్షలు మరియు గాయపడ్డ కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్సాగ్రెషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి మాట మంతి

(నందిగామ జనవరి 31 ప్రజాకలం ప్రతినిధి)

మొగిలిగిద్ద సభలో ఇరువురు మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో హైస్కూల్ నిర్మించి 150 వసంతాలు





పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నల్లమల పులిబిడ్డ, పాలమూరు మట్టి పరిమళం సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావటం మొగిలిగిద్ద ప్రజలు హర్షంవెక్తం చేశారు . ఈ కార్యక్రమానికి వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. తమ అన్న సీఎం రేవంత్ రెడ్డి సభా వేదిక ప్రాంగణానికి ఇన్ కాసేపట్లో వచ్చే ముందు నందిగామ చిగురుతాజ మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్, కేశంపేట జడ్పిటిసి సభ్యురాలుతాంద్ర విశాల శ్రవణ్ రెడ్డిలు మాటామంతి జరపడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురు మాజీ ప్రజా ప్రతినిధులు, అక్కచెల్లెల్లా సభా వేదికపై మాట్లాడుకోవడం హాట్ టాపిక్ గా మారింది, కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి సర్కార్లో, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మహిళలకు పెద్దపీట వేయడం గమనార్హం

# ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో టిఎన్టియూసి విజయం

## - ఐటీసీలో హరిప్రసాద్ జయకేతనం



ప్రజాకలం ప్రతినిధి బూర్గంపాడు జనవరి 31:

సారపాక గ్రామంలో భద్రాద్రి పేపర్ బోర్డు లిమిటెడ్ కంపెనీలో శుక్ర వారం రసవత్తంగా జరిగిన ట్రేడ్ యూనియర్ ఎన్నికల్లో టిఎస్టియూసి మిత్రపక్షాల యూనియన్ విజయం సాధించింది. ఈ ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో సుమారు 1253 ఓట్లు ఉండగా, అందులో మూడు ఓట్లు మురిగి పోయ్యాయి. టిఎస్టియూసికి 480 ఓట్లు రాగా, ఐఎన్టీయూసికి 420 ఓట్లు, బిఆర్టియుకి 310 ఓట్లు రాగా ప్రత్యర్థి అయిన ఐఎన్టియూసిపై సుమారు 60 ఓట్లు మెజార్టీతో టిఎస్టియూసి జయ కేతనం ఎగురవేసింది. ట్రేడ్ యూనియన్ ఎన్నికల అధికారికంగా ప్రకటించారు. ట్రేడ్ ఇండియన్ ఎన్నికల్లో కార్మికులు కనకమేడల హరిప్రసాద్ వైపు మొగ్గు చూపారు. అధికారికంగా గెలుపు ప్రకటించిన వెంటనే కుంకాలు జల్లుకొని, టపాసులు పేల్చుకొని భారీగా విజయ ర్యాలీని నిర్వహించారు. అయితే గతంలో చిన్న యూనియన్గా ఉన్న బిఆర్టియూ ఐటిసిలో 310ఓట్లు సాధించి పెద్ద యూనియన్గా అవతరించింది. రాష్ట్రంలో అధికారంలోకి ఉండి కూడా ఐటిసి ఎన్నికల్లో ఐఎస్టియూసి విజయం సాధించక పోవడంపై నాయకుల వైఫల్యం కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వేలేరుపాడు నిర్వాసితుల మహా ధర్నా

**తహసిల్దార్ కార్యాలయం ముట్టడి - అధికారుల నిర్లక్ష్యమే నిర్వాసితులకు శాపమా!**
**- త్యాగధనులు అంటూ పొగడ్తలు కానీ ప్రభుత్వాలు చిన్నచూపు**
**- 2017 కటాఫ్ డేట్ తరువాత 18 నిండిన యువత దుస్థితి**
**- ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మునిగే గ్రామాలు అన్ని యూనిట్గా 41.15 కాంటూర్ లెవెల్ కు చేర్చాలి**



ప్రజాకలం ప్రతినిధి
వేలేరుపాడు జనవరి 31:

భద్రాచలం రాములోరి పాదాలను తాకిన గోదావరి,ముంపు మండలాలలో పంటలు పండించి సస్యశ్యామల మైన గోదావరి,నేడు ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధికై పోలవరం ప్రాజెక్ట్ రూపంలో నిర్వాసితుల జీవితాలలో దుర్భర స్థితి నెలకొంది. వేలేరు పాడు మండలంలో ప్రతి సంవత్సరం జూలై నెల నుండి సెప్టెంబర్ నెల వరకు పొలాలు నీట మునిగి ఉంటాయి. తదుపరి సమయంలో పంటలతో ప్రజలు కాలం వెల్లదీస్తున్నారు. త్యాగధనులు నేడు బ్రతుకు జీవుడా అంటూ ప్యాకేజీకై ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రభుత్వల నిర్లక్ష్యమే అంటూ శుక్రవారం మిగులు ముంపు గ్రామస్తులు, పాతప్రభుత్వ ఆసుపత్రి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వాసితులు వేల సంఖ్యలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వెలేరుపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద అఖిల పక్షం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం తో ధర్నా నిర్వహించారు. ఈ విషయమై మండలం లోని అఖిలపక్షం నాయకులు మద్దతు తెలిపారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మునుగుతున్న మాకు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2017 సంవత్సరం కటాఫ్ డేట్ ఎత్తివేసి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. యువతకు పెళ్లిళ్లు సైతం అవడం లేదని వాపోయారు. తక్షణమే కటాఫ్ డేట్ ఎత్తివేసి తరలించేనాటికి ఆయా గ్రామాల 18 సంవత్సరాలు నిండిన యువతకు ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ముంపులో ఉన్న రేపాక గోమ్ము ,తాటుకూరు గోమ్ము వివిధ పంచాయితీ లలో ఉన్న సర్వే నెంబర్ 385,174,176 మంపులో ఉన్న మిగులు భూములకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జగన్నాధపురం గ్రామంలో 140 ఇండ్ల పరిహారం తొలగింపు బాధాకరమని తెలిపారు. వారికి వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మునిగే నడిమిగోమ్ము కాలనీ,ఎర్ర బోరు,శుద్ధగుంపు, పడమటి మెట్ట, చాగరపల్లి, మద్దిగట్ల,పాత పూచిరాల,శివకాశి పురం,కుర్రాజులగూడెం, కరాటం వారి గుంపు, తాటుకూరుగుమ్మ కాలనీ వివిధ గ్రామాలను 41.15 చేర్చాలని కోరారు. వెలేరుపాడు పోలవరం నిర్వాసితుల వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆయా గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్,కార్యాలయంలో అందుబాటులో లేని కారణంగా మహిళలు అసనానికి గురి అయ్యి కార్యాలయంలోనికి వెళ్లే ప్రయత్నం చేశారు.

అఖిల పక్షం నాయకులు వారిని వారించి లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు.కార్యాలయం రెవెన్యూ అధికారుల కు వినతి పత్రం సమర్పించారు.శాంతి భద్రతల నిమిత్తం, పోలీస్ శాఖ వారు నిర్వాసితులను కార్యాలయం ఆవరణ నుండి వెలుపలకు పంపించి వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కట్టి. ఉదయ్ కిరణ్ నిర్వహించారు. సిపిఐ నాయకులు ఎండీ.మున్నీరు, బడిశ.రాము,కారం. దారయ్య,సాయిబాబు,యర్రా.మధు, సిపిఎం నాయకులు ధర్మల. రమేష్,మడివి. దుర్గారావు,కారం. వెంకట్రావు,సిపిఐ ఎంఎల్ నాయకులు కట్టం.ముత్యాల రావు,రమాదేవి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కామినేని. వేంకటేశ్వర రావు,కొమ్రాజు. రాంబాబు,టిడిపి నాయకులు బుడిపిటి.సురేష్, యల్ల.శంకరం,ఎండీ. నఇమ్,ఆదివాసీ సంఘాల నాయకులు సోడే.సీతారాములు,వెంకన్న బాబు, మోటుకు.రాంబాబు,తెల్లం.రమాదేవి, తొడం.సీతమ్మ,ఉకె.ముత్యాల రావు,కాక.నరేష్,కారం. కమయ్య వేల సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### :సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి).

అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక పథకం అందాలని బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకి ప్రతి ఒక్కరికి అందాలని అలాగే మున్సిపల్, రెవిన్యూ అధికారులు అందించే విధంగా వారు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రజాపాలనలో ప్రకటించిన లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని ఇళ్ళు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పేరు వచ్చిందని, ఇళ్ళు లేని పేద ప్రజల పేరు లిస్టులో రాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే అర్హులైన పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలని లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని మున్సిపల్, తహషీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దీవెనలు ఉండాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకల/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

125 - గాజులరామారం డివిజన్ గాజులరామారం గ్రామం నందు షాపూర్ నగర్ మరియు గాజులరామారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కాల్వ సుజాత, కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, చందు సుంకరి, వహీద్, వెంకటేష్, బద్రి, నారాయణ, గౌస్, ప్రసాద్, గాజులరామారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పవన్ గుప్తా, శేకర్, ప్రభాకర్, జగదీష్, సంతోష్, హర్ష, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayIndia దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

NO.Y/C. 256/Comml. Pub/NFR/2024-25. తేది: 30.01.2025 PUB/0102

వివిధ వాణిజ్య ఆస్తుల కొరకు ఇ-వేలం విధానం ద్వారా తాజా టెండర్లు కోరుటకు ప్రతిపాదించినారు. అట్టి ఇ-వేలం కేటలాగ్‌లో పే & యూజ్ టాయిలెట్స్, పార్కింగ్ మరియు ఆదాయ కాంట్రాక్టులు కలవు. ఇ-వేలం షెడ్యూల్ ఈ క్రింద తెలపడమైనది:

| క్ర. సం. | కేటగిరి | క్యాటలాగ్ నం. | వివరములు | వేలం తేది | వేలము ప్రారంభ సమయం | వేలము ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-HYB-MJF-OSN-114-25-1 (Advertising -on Station Premise Non-Digital) | HYB-ADVT-MJF | లాలాగూడ హాల్ట్, మల్కాజిగిరి, సఫిల్‌గూడ, దయానంద్ నగర్ మరియు రామకృష్ణాపురం స్టేషన్‌ల వద్ద ఆర్‌డిఎస్ కేటగిరి క్రింద ప్రకటన హక్కులు | 12.02.2025 | 11.00 | 11.30 |
| 2 | MSS-HYB-MJF-PSKsk-85-25-1 (Misc. Static Services-Pooja Samagri Kiosk) | HYB-MSS-26 | మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద పూజా సామాగ్రి దుకాణం ఏర్పాటు మరియు నడుపుట | 13.02.2025 | 11.00 | 11.30 |
| 3 | MSS-HYB-BSX-PSKsk-85-25-1 (Misc. Static Services-Pooja Samagri Kiosk) | HYB-MSS-26 | బాసర రైల్వే స్టేషన్ వద్ద పూజా సామాగ్రి దుకాణం ఏర్పాటు మరియు నడుపుట | 13.02.2025 | 11.10 | 11.40 |
| 4 | ADVT-HYB-MDAK-OH-119-25-1 (Advertising Out of Home) | HYB-ADVT-30 | మెదక్, గజ్వేల్ మరియు సిద్దిపేట రైల్వే స్టేషన్‌ల వద్ద హోమ్ క్యాటగిరి క్రింద ప్రకటన హక్కులు | 17.02.2025 | 11.00 | 11.30 |
| 5 | ADVT-HYB-MDAK-OSN-118-25-1 (Advertising on station premises) | HYB-ADVT-30 | మెదక్, గజ్వేల్ మరియు సిద్దిపేట రైల్వే స్టేషన్‌ల వద్ద ఆర్‌డిఎస్ క్యాటగిరి క్రింద ప్రకటన హక్కులు | 17.02.2025 | 11.10 | 11.40 |
| 6 | ADVT-HYB-GWD-OSN-113-25-1 (Advertising on station premises Non Digital) | HYB-ADVT-30 | గద్వాల్, శ్రీరామ్ నగర్, కర్నూలు సిటీ మరియు వెల్దుర్తి రైల్వే స్టేషన్‌ల వద్ద ఆర్‌డిఎస్ క్యాటగిరి క్రింద ప్రకటన హక్కులు | 17.02.2025 | 11.20 | 11.50 |
| 7 | ADVT-HYB-KCG-OSN-116-25-1 (Advertising on station premises Non-Digital | HYB-ADVT-30 | కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఆర్‌డిఎస్ క్యాటగిరి క్రింద ప్రకటన హక్కులు | 17.02.2025 | 11.30 | 12.00 |

A0131 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి:పడాల శ్రీనివాస్



**తుర్కపల్లి, జనవరి 31 (ప్రజా కలం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తామన్న ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు వంటి పథకాలను జనవరి 26న రాష్ట్రమంతటా అర్హులందరికీ ఇస్తామని చెప్పి మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకొని ఇచ్చారని అన్నారు. రాష్ట్రం మొత్తం తక్షణమే పథకాలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మారాయన గౌడ్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బబొల్లు నరసింహ, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ పాషా, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి బిక్షపతి, గోర్ల రామచంద్రం, జక్కుల వెంకటేశం,, భీమారం కనకయ్య, వల్లకాటి వెంకటేశం, ఆకుల శ్రీను, ఆకుల భాస్కర్, పాముల ప్రవీణ్ ,బత్తుల అనిల్ ,సురేష్ నాయక్ ,శ్రీకాంత్ నాయక్ , గోనె విజయ్, గుండెబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, బినారం నర్సింలు, పాల్గొన్నారు

## ప్రజా యుద్ధనౌక గద్దర్ గురించి మాట్లాడే స్థాయి బండి సంజయ్ కి లేదు: ఉమామహేష్,



పజాకలం/ జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జగద్గిరిగుట్టలో గద్దర్ 76వ జయంతి సందర్భంగా శుక్రవారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ మలిదశ, చివరి దశ ఉద్యమంలో కూడా శరీరంలో తూటాను లెక్కచేయకుండా రాష్ట్రవ్యాప్తంగా కాళ్లకు గజ్జలు కట్టుకొని, గోచి గొంగడితో ప్రతి పల్లెలో ప్రజలకు యువకులను, విద్యార్థులను, కార్మికులను సబ్బండ వర్గాలను తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేటట్టు చేసిన గొప్ప చరిత్ర గద్దర్ కి ఉందని గుర్తు చేశారు. అలాంటి గద్దర్ కి పద్మశ్రీ అవార్డు లాంటి అనేక అవార్డులు తన స్థాయికి సరిపోవని ప్రజలే వారికి ప్రజాయుద్ధనౌకా పేరు పెట్టి సత్కరించుకున్నారని చెప్పారు. గద్దర్ ని ఈదేశ ప్రధాని మోడీ తన చనిపోయినప్పుడు సంతాపం తెలియజేసిందని, అదేవిధంగా అనేక సభలు సమావేశాలలో బిజెపి నాయకులు గద్దర్ ని గౌరవించు కున్నారని, అది తెలుసుకోకుండా గద్దర్ పై మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఇది తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను అవమానించడమేనని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, డిహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు రాములు, దుర్గయ్య, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి యాకయ్య, లాలయ్య, సోమన్న, ప్రభాకర్, సామిల్, ముసలయ్య, రవి, యాదగిరి, బాబు, జర్నలిస్టు నాయకులు తొండ వెంకట్, గణేష్, స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిసి కెమెరాలను ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ లోని మస్జీద్ ఎ ఆరాఫాత్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జీడిమెట్ల ఇన్స్ పెక్టర్ గడ్డం మల్లేష్, ఎస్సై సత్యనారాయణలు ప్రారంభించారు. శుక్రవారం సుభాష్ నగర్, మసీదులో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ... సీసీ కెమెరాల వల్ల నేరస్తులను వెంటనే గుర్తించడం జరుగుతుందన్నారు. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమికను పోషిస్తాయని తెలిపారు. నేరాల అదుపులో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల యొక్క ప్రాధాన్యత అందరికి తెలిసి ఉండాలని వివరించారు. ఈకార్యక్రమంలో అమీర్ ఖాన్, షేక్ కైసర్, సర్వర్, మొహమ్మద్ అన్వర్, మొజ్, అశ్వక్ ఖాన్, ముఫ్తీ అబ్దుల్ రహమాన్, రసూల్, ముస్లిం పెద్దలు సుభాష్ నగర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## పసుపుబోర్డు ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పల్లె గంగారెడ్డి

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం)

జాతీయ పసుపుబోర్డు ఛైర్మన్ గా పల్లె గంగారెడ్డి శుక్రవారం ఢిల్లీలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి సమక్షంలో ఆయన తొలి సంతకం చేయగా ఎంపీ ఆయనను అభినందించారు. పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పసుపు రైతుల సంక్షేమం కోసం పాటు పడతానని పేర్కొన్నారు.

## పోలీస్ మీట్ పవర్ లిఫ్టింగ్లో రేఖకు సిల్వర్ మెడల్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి జనవరి 31 (ప్రజా కలం)

రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన



రేఖా రాణి పవర్ లిఫ్టింగ్లో సిల్వర్ మెడల్ సాధించారు. కరీంనగర్లో జరుగుతున్న 3వ రాష్ట్రస్థాయి పోలీస్ మీట్లో భాగంగా 73 కేజీల కేటగిరిలో తలపడి మొత్తం 160 కేజీల బరువెత్తి సిల్వర్ మెడల్ సాధించింది. రేఖా రాణి (పీసీ నెంబర్ 325) ప్రస్తుతం నిజామాబాద్ 4వ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా షీ టీం అటాచ్లో విధులు నిర్వహిస్తున్నారు.

## మండల స్థాయి భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు

తుర్కపల్లి, జనవరి 31(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పటవ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాలతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ను ఆన్లైన్ మోడులో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, శాస్త్రీయ విజ్ఞానం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయని ,విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మరింత విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానంలో బానోతు తరుణ్ నాయక్ పీజీ ఎంఎస్ తుర్కపల్లి, ద్వితీయ స్థానంలో పెండెం శ్రీ లక్ష్మీ ప్రసన్న జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి, తృతీయ స్థానంలో కోట శృతి జెడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈ విద్యార్థులకు సత్కరించారు .ఈ విద్యార్థులకు ఫిబ్రవరి 4న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి ,కోట నవీన్ కుమార్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, భాషెట్టి విష్ణు, విశ్వేశ్వరరావు, రేణుక పాల్గొన్నారు





# డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా దాసరి రవీందర్

ప్రజాకలం/మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా దాసరి రవీందర్ ఎన్నికయ్యారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ ఆయన తీసుకున్నారు. దాసర రవీందర్ ఎస్,సిఆర్,పి, సొసైటీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ గా ఉంటూ, దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ మేధావులు ఫోరం చైర్మన్ గా కొనసాగుతు శుక్రవారం డివిఎంసి, మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన మరిన్ని పదవులు అధిరోహించి దళిత సమాజానికి పనిచేయాలని కోరారు. దాసరి రవీందర్ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు జై భీమ్, జై జగ్జీవన్ రామ్ ఆశీస్సులు ఉండాలని విజయభాస్కర్ పేర్కొన్నారు.



# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి: కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి).

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని గాలి పోచమ్మ ఆలయ పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో NMC అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్, ఆలయ చైర్మన్ నరసింహ, డాన్ శీను, తదితరులు పాల్గొన్నారు.

# మూడు చింతలపల్లి లో మెడిసిటీ హాస్పిటల్ వారి నూతన క్లినిక్ ప్రారంభోత్సవం



శామీర్ పేట / జనవరి 31 ( ప్రజా కలం ప్రతినిధి )

గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించడమే మెడిసిటీ ఆస్పత్రి దేయమని మెడిసిటీ ఆస్పత్రి ప్రెసిడెంట్, ప్రొఫెసర్ శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం మూడు చింతలపల్లిలో మాజీ సర్పంచ్ కామిడీ మధుసూదన్ రెడ్డి తో కలిసి మెడిసిటీ ఆస్పత్రి నూతన క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ..... గ్రామాలలో పేద ప్రజలు, మెడిసిటీ ఆస్పత్రికి రాలేని వారు ఈ క్లినిక్ లో చూపించు కోవాలని కోరారు. ఈ క్లనిక్ లో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూడనున్నట్లు తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. మెరుగైన పరీక్షలకు, ఆపరేషన్ అవసరము ఉన్న వారిని మెడిసిటీ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు, పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కామిడీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో క్లినిక్ ప్రారంభించడం సంతోషిదా యకమన్నారు. ఇక్కడ ఆసుపత్రి ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కు వారి యాజమాన్యంకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కామిడి వెంకట నరసింహ రెడ్డి, సదశివ రెడ్డి, సోలాగోని రాజు గౌడ్, అత్వెల్లి రాజుగౌడ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రిన్సిపాల్ నేగి, డాక్టర్ సుదర్శన్, సిఈఓ ఇనేష్, సిఏఓ సత్యంరెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

# తప్పిదాలు జరిగితే చర్యలు తప్పవు

## ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..

## సుద్దపల్లి రెసిడెన్షియల్ స్కూల్, సుద్దులం జెడ్పీ హైస్కూల్ సందర్శన..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 31:

ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, సుద్దులంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శుక్రవారం అకస్మీకంగా సందర్శించారు. సుద్ధపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కూరగాయలు సక్రమంగా భద్రపర్చకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. సుద్దులం జెడ్పీ హైస్కూల్ లో తాగునీటి వసతి, కిచెన్ షెడ్, టాయిలెట్స్, క్రీడా మైదానం తదితర వాటిని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందాయా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు



అసంపూర్తిగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. గతేడాది టెన్త్ లో వచ్చిన ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందజేసే భోజనంలో ఎలాంటి తప్పులు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ప్రభాకర్,అధికారులు, ప్రిన్సిపాల్ నళిని, అద్యాపాకులు ఉన్నారు.

# బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ

వలిగొండ జనవరి 31 ప్రజాకలం:మండల కేంద్రంలోని శాంతినిలయం బాలికల



వసతి గృహాన్ని మండల లీగల్ సర్వీసెస్ అథారిటి చైర్మన్ రామన్నపేట సీనియర్ సిలిల్ జడ్జి ఎం ఉషశ్రీ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో బాలికలకు అందుతున్న భోజనాలను,వంటశాలను, డార్మెటరి,బాత్రూములతో పాటు శానిటేషన్ వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వ నింబంధనల మేరకు విద్యార్థులకు సందుపాయలను కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి,అడ్వకేట్ రోసి, బాలగోని సాయిదీప్,శ్రీశైలం, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని శంకర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

## - ఆలయ కమిటీ చైర్మన్ గా చెవ్వ బిక్షపతి



వలిగొండ జనవరి 31 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలోని శ్రీ భవాని శంకర స్వామి ఆలయ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా చెవ్వ బిక్షపతి,వైస్ చైర్మన్ గా ఖమ్మంపాటి రమేష్, డైరెక్టర్లుగా పొన్నం రమేష్, పాల్వంచ గణేష్,కందుల నరేష్,కోమల్ల మచ్చగిరి,దేశ బోయిన మల్లేష్,బోదాసు బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెవ్వ బిక్షపతి మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల



మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ కందుల నరేష్,దేశబోయిన సూర్యనారాయణ,జంగం శంకరయ్య,దేశబోయిన బాలస్వామి,పంతంగి కిష్టయ్య,పంతంగి రాజు, దంతూరి రఘునాథం,రావి శ్రీనివాస్ రెడ్డి,బద్దం నరసింహ,జువ్వగాని సుమన్, సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,మహమ్మద్ జానీ,కందుల అంజయ్య,జోర్క సంజీవ,గాడి పెల్లి రమేష్,మార్క వెంకటేష్, కొమ్ము రాజు,బోనాల మహేందర్,గాడిపెల్లి నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న 8300 స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## - రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు



**భూదాన్ పోచంపల్లి: జనవరి 31,( ప్రజా కలం ప్రతినిధి)**


కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తొక్కడడానికి యు జి సి ప్రతిపాదనను తీరలేపిందని, యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు కోరారు. శుక్రవారం రోజున పోచంపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5 వ మహాసభల సందర్భంగా వేలాది మంది విద్యార్థులతోటి భారీ ప్రదర్శన నిర్వహించి , బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తుంగలో తొక్కడడానికి యూనివర్సిటీలో యుజిసి ప్రతిపాదనను తీరలేపిందని, ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్ర యూనివర్సిటీల పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో వెళుతుందని రాష్ట్ర ప్రభుత్వాల యొక్క హక్కులను కాలయాపన చెందుతుందని, ఈ ప్రతిపాదననుహా వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, యూనివర్సిటీ యొక్క పూర్తి అధికారం కేంద్రం చేతుల వెళుతుంది, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధంగా అవలంబిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజాపాలన పేరు చెప్పి సంవత్సరం గడుస్తున్నా గానీ విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన విప్లమైందని పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందని, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోచలిజం లక్ష్యాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజిలేని పోరాటాలు నిర్వహిస్తుందని, 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఇప్పటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కట్ల శివాని జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ వేముల నాగరాజు, కాసుల నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి గంగాదేవి సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు జగన్,శ్రీనివాస్, ఉదయ్ , పవన్, ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నరసింహ, కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు,జగన్ , లింగారెడ్డి,మాజీ జిల్లా నాయకులు మధు, శ్రీహరి, అనిల్ ,వికాస్,నందు,విక్రమ్,రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తామని అధికారమే లక్ష్యంగా బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రం ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారుల పేర్లు మాత్రం ఉండడం లేదని నిజంపేట కార్పొరేషన్ సంబంధించిన ప్రజలు భారతీయ జనతా పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగిందని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డులు, వితంతువు పెన్షన్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు వారు అనుకున్న వర్గానికి సంబంధించిన వారి ఆధ్వర్యంలో పనిచేసే నాయకుల కుటుంబ సభ్యులకు మాత్రమే ఇస్తున్నారని దుయ్యబట్టారు. మొన్న వివిధ కాలనీలో జరిగిన వార్డు సభల్లో వారికి సంబంధించిన డాక్యుమెంట్లు మాత్రమే వెరిఫికేషన్ చేశారని వెరిఫికేషన్ పేరిట నిజమైన లబ్ధిదారుని పక్కకు పెడుతున్నారని, అర్హులైన నిజమైన లబ్ధిదారుడికి సంబంధించి ఎన్నిసార్లు అప్లై చేసుకున్న గత ప్రభుత్వం అవలంబించిన ధోరణిని ఈ ప్రభుత్వం అవలంబిస్తుందని ప్రజలు వాపోతున్నారు. నిజాంపేట్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపైన విజిలెన్స్ విచారణ జరిపి అసలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు అందేవిధంగా చర్యలు చేపట్టాలని లేదంటే రాబోయే రోజుల్లో అర్హులైన లబ్ధిదారులకి డబుల్ బెడ్ రూమ్ అందించడం కొరకు న్యాయ పోరాటం చేస్తామని భారతీయ జనతా పార్టీ తరపున నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.



# జగదాంబ, సేవాలాల్ దేవత ప్రతిష్టాపన

నాగిరెడ్డిపేట్ జనవరి31ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలంలోని బెజగం చెరువు తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన జగదాంబ మరియు సేవాలాల్ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభించారు. మొదటి రోజు శుక్రవారం రోజున గణపతి పూజ, పుణ్యావ వచనం, వారుణపూజ మాగెల ప్రవేశం, నవగ్రహ మండల, వాస్తు మండల,యోగినీ మండల,క్షేత్రపాల మండల, సర్వేతో భద్ర మండల, దేవత స్థాపన,అగ్నిప్రతిష్ఠ,అవాహిత దేవత హెూమాలు,జలదివాసం,మహామంగలహారతి కార్యక్రమాలు వేద బ్రహ్మణోత్తముల చేత నిర్వహించారు. అనంతరం ఆహూతులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కా దామోదర్ రెడ్డి

వలిగొండ జనవరి 31 ప్రజాకలం:రేపు కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి



నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్క దామోదర్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 2 న వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర జిల్లా ఉన్నత పాఠశాలలో కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి అదేవిధంగా ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని,ఈ కంటి వైద్య పరీక్షను మండల ప్రజలంతా సద్వినియోగపరచుకొని అవసరమైతే శంకర కంటి ఆసుపత్రి వారి నానక్ రామ్ గూడకు తీసుకెళ్లి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయిస్తారన్నారు. ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు చేసుకోవాలని కోరారు.



### తహసిల్దారుగా సత్యనారాయణ పదవి బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 31: ఆర్మూర్ నూతన తహసిల్దారుగా సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు తహసిల్దారుగా విధులు నిర్వర్తించిన గజానన్ బదిలీ అయ్యారు. మోర్తాడ్ ఎమ్మార్వోగా విధులు నిర్వర్తించిన సత్యనారాయణ ఆర్మూర్ తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణంగా సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

లక్షల డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ నిరుద్యోగి

# పిడమర్తి రవి ఖబర్దార్

**- వివేక్ వెంకటస్వామికి పాలేర్లుగా మారి మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి,గాలి వినోద్ కుమార్ లు లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం - కొమ్ము శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి**

హైదరాబాద్,జనవరి31,(ప్రజా కలం ప్రతినిధి)

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనలో బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్ళు పాల్గొని సచివాలయంను ముట్టడిస్తారని అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ నిరుద్యోగి బానిస పిడమర్తి రవి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శన విజయవంతానికి సమాజంలోని మేధావులు,విద్యార్థి సంఘాలు,ప్రజాస్వామిక వాదులు ఇస్తున్న మద్దతును చూసి ఓర్వలేక



మాదిగ ప్రజలను తప్పుదోవ పట్టించడానికే పిడమర్తి రవి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని వివేక్ వెంకటస్వామికి పాలేర్లుగా మారి అతను ఇచ్చిన ప్యాకేజీ తీసుకొని మందకృష్ణ మాదిగపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గాలి వినోద్ కుమార్,పిడమర్తి రవి లు నోరు అదుపులో పెట్టుకోవాలని,మీరు ప్రవర్తిస్తున్న తీరు మాదిగ సమాజం గమనిస్తుందని, ఇలాగే మితిమీరి మాట్లాడితే ఎంఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడుని అని ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పుకుంటూ తిరుగుతూ మీపై మాదిగ జాతి ప్రజల్లో వ్యతిరేకత వచ్చేలా పిడమర్తి రవి వ్యవహరిస్తున్నాడని,ఈ విషయం మంత్రి పొంగులేటి కూడా గ్రహించాలని కోరుతున్నామన్నారు. రాజకీయ నిరుద్యోగి మారిన పిడమర్తి రవికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగానే మాదిగ విద్యార్థులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ,కోలా హరీష్ మాదిగ,చెరుకుపల్లి అనిల్ మాదిగ,రాజు మాదిగ,శోభన్,రవి మాదిగ,శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయవాదమే మాకు ప్రాణప్రదం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 31:

వార్షిక క్యాలెండర్లో వార్షిక ప్రగతి ప్రణాళికలు ఉంటేనే వాటికి సార్థికత లభిస్తుందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. న్యాయవాద




పరిషత్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 వార్షిక క్యాలెండర్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్‌లో పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి, సభ్యులు దయావార్ నగేష్, బిట్ల రవి, బండారి కృష్ణనంద్, కిరణ్ కుమార్, భాను చందర్, స్నేహ, లిల్లీ, నరేష్ కుమార్‌లతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. న్యాయవాద పరిషత్ జాతీయవాద దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఒకే దేశం, ఒకే ప్రజా అనే సిద్ధాంతం ప్రతిప్రాధికన పని సంస్కృతిని పరిషత్ లక్ష్యంగా కలిగి ఉన్నదని జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి వసంత్ రావు, న్యాయవాదులు ఆశా నారాయణ, శరత్ చంద్ర, రణదీశ్, శ్రీహరి ఆచార్య, వేణు, మానిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 31:

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో రైతుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ సెంటర్ ను శుక్రవారం కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



పాలెపు నర్సయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రోమోర్ కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఫర్టిలైజర్ లకు సంబంధించిన నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అవి కూడా రైతులకు సరసమైన ధరలకే లభిస్తాయని, పరిసర ప్రాంత రైతులు మన గ్రోమోర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మందలాధ్యక్షులు సుంకేట రవి, నాయకులు సుంకేట శ్రీనివాస్, ఉట్నూర్ ప్రదీప్, అజార్, బెజ్జారం భాను, మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ, మన గ్రోమోర్ కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ మల్టీ స్పెషల్టీ హాస్పిటల్ పై బోర్డు సీఈఓ కు ఫిర్యాదు

### ఒక వైపు కొరవడిన సౌకర్యాలు మరోవైపు అక్రమ నిర్మాణం

కంటోన్మెంట్ జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):

కంటోన్మెంట్ నియోజక వర్గం బోయిన్ పల్లిలో విఆర్ మల్టీ స్పెషల్ ఆస్పత్రిలో హొమియోపతి వైద్యుడు అందించిన వైద్యం వికటించి మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి మృతి చెందిన విషయం విధితమే. మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేసిన నేపథ్యంలో ఇదే విషయాన్ని డిఎంహెచ్ఓ దృష్టికి వెళ్లగా, ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలపై వైద్య అధికారులు రిపోర్టును సిద్ధం చేశారని తెలిపారు.. విఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యమే రోగి ప్రాణాలు తీయడం ఒక అంశం కాగా, అనుమతులు లేకుండా భవన నిర్మాణాన్ని సైతం చేపట్టినట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకు గౌడ్ కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. కంటోన్మెంట్ బోర్డు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రెండు భవనాలను కలిపి ఇనుపరాడ్లతో కూడిన దారిని నిర్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సదుపాయాలు లేవని, అత్యవసర చికిత్స నిమిత్తం వచ్చిన రోగులకు సరైన పార్కింగ్ సదుపాయం కూడా లేని దుస్థితిలో హాస్పిటల్ నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే రోగులను కాపాడేందుకు ఎలాంటి అగ్నిమాపక ప్రమాణాలు కూడా పాటించడం లేదని వివరించారు. నియమాలను తుంగలోతొక్కి,అక్రమంగా పెంట్ హౌస్ కూడా నిర్మించాడని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణం పై కంటోన్మెంట్ బోర్డు ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి కూల్చివేయాలని కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ కు విజ్ఞప్తి చేశారు. స్థానిక బోయిన్పల్లి ప్రాంత ప్రజలు ఎదురుకొంటున్న డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని సీఈవో దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సులేమాన్,అజయ్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్ఎంపీ క్లినిక్ సీజ్ చేసిన డిప్యూటీ డీఎం అండ్ ఎచ్ఓ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 31:

ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలోని అర్ ఏం పీ క్లినిక్ ను జిల్లా డీఏం అండ్ ఎచ్ఓ అంజన శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా కల్లెడ గ్రామానికి చెందిన ఆయెషా అనుమానాస్పద మృతిపై విచారణ చేయడానికి డీఏం అండ్ ఇచ్ఓ డా. అంజన కల్లెడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన అయేషా ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. అదే విధంగా. మృతురాలికి ట్రీట్మెంట్ ఇచ్చిన అర్ఏం అండ్ ఇచ్ఓ సునీల్ వర్మ కు చెందిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను టెంపరరీ గా సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రవీణ్ రెడ్డి, ప్రసాద్, గ్రామ కార్యదర్శి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలి

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజేష్ శేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,జనవరి31,(ప్రజా కలం ప్రతినిధి)

అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్విని చేసుకోవాలని మల్కాజిగిరి



శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన పలువురు బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులనుశుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతివారు సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని చెప్పారు.

## విద్యార్థులలో సృజనాత్మకత అమోఘం

### - మందుముల పరమేశ్వర్ రెడ్డి

అబ్దుల్లాపూర్,జనవరి31(ప్రజా కలం)

సెయింట్ జోన్స్ స్కూల్ విద్యార్థులలో సృజనాత్మకత అమోఘమని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా రామంతాపూర్ భరత్ నగర్ లో గల సెయింట్ జోన్స్ పాఠశాలలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సైన్స్ ఫేయిర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం లో 8వ క్లాస్ విద్యార్థినులు ఏర్పాటు చేసిన హైడ్రా ఎగ్జిబిట్ యంపీఆర్ బాగా ఆకర్షించింది. హైడ్ర వల్ల ఉపయోగాలను ఇలా ప్రజలకు తెలియజేస్తుంన్నందుకు విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ... విద్యార్థులను కేవలం చదువులకే పరిమితం చేయకుండా ఇలాంటి ప్రయోగాత్మక కార్యక్రమాల ద్వారా వారి సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని మెచ్చుకున్నారు. ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకూ విద్యార్థులు చేసిన వివిధ ఎగ్జిబిట్స్ ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సేయింట్ జోన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సూరం రాంరెడ్డి మాట్లాడుతూ...మా విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దడమే మా లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి విజయం సాధించడానికి విద్యార్థుల తల్లిదండ్రుల కృషి కూడా ఉందని స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సూరం మమతా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ఇంచార్జ్ ఎల్బీరావ్,వినయ, ఉపాద్యాయులు, ఉపాద్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధ్యాపకుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మల్కాజిగిరి,జనవరి31,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం మేడ్చల్ జిల్లా విభాగం అధ్యక్షుడు మబ్బు పరశురామ్ అధ్యక్షతన నూతన క్యాలెండర్ ని మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కిషన్ చేతుల మీదుగా శుక్రవారం నేరేడుమెట్ డి ఐఇ ఓ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఐఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, సరళమైన పద్ధతి లో బోధించాలని అధ్యాపకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ వెంకటయ్య,నాగేందర్, ఉమాదేవి మరియు సీనియర్ అధ్యాపకులు ఉపేందర్, శోభారాణి,అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, ఉపేందర్,రవి,రహీముద్దీన్, రాజ్ కుమార్,వాసంతి, శారద,పద్మజ,గౌరీ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించిన ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 31.

బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు, పీడిత వర్గాల గొంతుక తన జీవితం మొత్తం ప్రజా చైతన్యం కోసమే త్యాగం చేసిన ఉద్యమ శిఖరం ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతంలో జన్మించి విద్యార్థి దశ నుండే ప్రశ్నించడం, ఉద్యమ స్ఫూర్తిని ఒంటపట్టుకుని పోరాటం నేర్చుకున్నాడు. బడుగు బలహీన వర్గాలు, పీడిత ప్రజల విముక్తి కోసం రాడికల్ విద్యార్థి ఉద్యమం నుండి, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం వరకు ఉద్యమం చేస్తూ తన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేశారన్నారు. ప్రజల కోసం పోరాడితే తుపాకీ కాల్పులు జరిపి హత్య చేయాలని చూసినప్పటికీ వెనుకడుగు వేయకుండా రాజ్యం అణచివేత అన్యాయం దోపిడీపై తన పోరాటాన్ని కొనసాగించాడు. పోరాటం ద్వారానే తెలంగాణ సాధ్యమని చెప్పిన యోధుడని అన్నారు. గద్దర్ మరణ వార్తను సమాజం జీర్ణించుకోలేక పోతోందన్నారు. తన శరీరంలో బుల్లెట్ ఉన్నప్పటికీ చావుకు భయపడేది లేదని నా పాట నా గొంతు ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి సాంస్కృతిక విప్లవాన్ని కొనసాగిస్తానని నిరూపించిన ప్రజా ఉద్యమకారుడు అన్నారు. తన జీవితం మొత్తం విప్లవోద్యమం, బుద్ధుడు అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ రాజ్యాంగం ద్వారా భారత దేశంలో ప్రజలందరికీ హక్కులు కల్పించబడ్డాయని, సమసమాజ స్థాపన కోసం ప్రజలందరూ చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. తన జీవితమే ఉద్యమాలు పోరాటాలు చివరి శ్వాస వరకు కూడా ప్రజల కోసం ప్రజల చైతన్యం కోసమే పరితపిస్తూ పాటే ప్రాణంగా జీవించిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు.





## తప్పిపోయిన రెండేళ్ల బాలుడు...

### - తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు....

ఎల్లారెడ్డి జనవరి 31 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎర్రమన్ను కుచ్చకు చెందిన రెండేళ్ల బాలుడు శుక్రవారం సాయంత్రం తప్పిపోయి పట్టణంలోని హెచ్పి పెట్రోల్ బంకు వద్ద ఏడుస్తు కనిపించాడు. ఇది గమనించిన పలువురు ప్రయాణికులు, ప్రజలు పోలీసులకు సమాచారం అందించి బాలుడిని వారికి అప్పగించారు. అనంతరం సోషల్ మీడియా వేదికగా పలు వాట్సాప్ గ్రూపులో బాలుడి ఫోటో వివరాలను షేర్ చేశారు. ఇది గమనించిన బాలుడి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్కు చేరుకుని తమ బాలుడిని తీసుకెళ్లారు. బాలుడిని అతడి తల్లి దండ్రులకు అప్పగించిన వారిలో పోలీసు కానిస్టేబుళ్లు అనిల్ గౌడ్, అశోక్ గౌడ్ ఉన్నారు.

## బకాయి వేతనాలు విడుదలకు ఎంపీడీవోకు వినతి పత్రం

ఎల్లారెడ్డి జనవరి 31 ప్రజా కలం ప్రతినిధి : పెండింగ్లో ఉన్న తమ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ కు



వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 నెలలుగా పెండింగ్ లో ఉన్న తమ బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. సకాలంలో తమకు వేతనాలు రాక తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో ప్రకాష్ మాట్లాడుతూ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వేతనాలు విడుదల అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు అఖిల్, కపిల్, గంగా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### - ఆర్డీవో మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డి జనవరి 31 ప్రజా కలం ప్రతినిధి : మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,



అంతేగాక వారికి నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్? చరణ్ సింగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



## సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి



సిద్దిపేట జిల్లా
ప్రజాకలం ప్రతినిధి జనవరి 31.


సీసీ కెమెరాల ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ పకడ్బందీగా చేయవచ్చనే ఉద్దేశంతో అనాజీపూర్ గ్రామ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి అన్నారు.

శుక్రవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోహొ ప్రధాన కూడళ్లలో సొంత నిధులతో 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చునిహొ సీసీ కెమెరాలు మరింత భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాచకొండ వెంకటేష్, అమ్మని కిష్టయ్య జోడు కరుణాకర్, గాండ్ల కనకయ్య, అమ్మని మల్లేశం, కోనేరు కనకయ్య, నీల స్వామి, నీల ప్రవీణ్, నీల ప్రభాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


## అంబులెన్స్ లో మహిళ ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం

### 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 31:

ప్రసవం కోసం 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తున్న తరుణంలో గర్భిణీకి పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో అంబులెన్స్ లోనే సిబ్బంది ఈఆర్ సిపి వైద్యుల సలహాల ప్రకారం కాన్పు చేశారు. తల్లి, శిశువు క్షేమంగా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన సురేఖకు రెండవ కాన్పు ఇంటి దగ్గర పురిటి నొప్పులు ఎక్కువ అవడంతో కుటుంబ సభ్యులు 108 ఫోన్ చేసి సమాచారం అందించారు. కమ్మర్ పల్లి 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స చేస్తూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో సురేఖకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. వెంటనే 108 సిబ్బంది ఈఎంటి సుంకరి విజయ్ కుమార్, పైలట్ శ్రీనివాస్ ఈఆర్ సిపి వైద్యుల సలహాల ప్రకారం అంబులెన్స్ లోనే ప్రవసం చేయడంతో ఆడ బిడ్డ జన్మించింది. అనంతరం తల్లి, బిడ్డను మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉండడంతో అంబులెన్స్ లో ప్రసవం చేసిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.



## ములుగు తహసీల్దార్ ను సన్మానించినా పల్లె రమేష్ యాదవ్


గజ్వేల్ నియోజకవర్గం: 31 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండల నూతన ఎమ్మార్వో గా భాధ్యతలు స్వీకరించిన షేక్ ఆరిఫా ని శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన సిద్దిపేట జిల్లా బీజేపీ నాయకులు, మనోహరాబాద్ ఇన్చార్జి పల్లె రమేష్ యాదవ్ మరియు ములుగు మండల బిజెపి నాయకులు. ఈ సందర్భంగా పల్లె రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా జీ ఎస్ కట్ట భాగ్యలక్ష్మి మండల ఉపాధ్యక్షుడు బాబా కరుణాకర్ మణికంఠ నరసింహులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్

గజ్వేల్:31 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పదవీకాలం ఐదు సంవత్సరాలు విజయవంతంగా ఇటీవల పూర్తయిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాజీ మంత్రి కేటీఆర్



చేతుల మీదుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎటువంటి గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా అందరిని సమన్వయం చేస్తూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తనదైన శైలిలో పనిచేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి అభినందనీయుడు అని అన్నారు .ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మెదక్ మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

**నిజామాబాద్ జనవరి 31:**
**(ప్రజా కలం ప్రతినిధి)**




నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు.వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని, ఎవరికివారు తమవంతు బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల వల్ల ఎదుటివారికి కూడా తీరని నష్టం వాటిల్లుతోందని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని, తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చలానాలు విధించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం కూడా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జనవరి 01 నుండి 31 వరకు నెల రోజుల పాటు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటోలలో సామర్ధ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల సంఖ్యా పెరిగేందుకు కారణమవుతోందని అన్నారు. అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కోటేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణలు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థతుల గురించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సదస్సులో ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## 7 లోపు వర్గీకరణ చేయకుంటే హైదరాబాద్‌లో

# సునామీ సృష్టిస్తాం



### సీఎం రేవంత్ రెడ్డికి మందకృష్ణ మాదిగ హెచ్చరిక..!

**హైదరాబాద్, జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ యుద్ధం మొదలవుతుందని, ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు రేవంత్ రెడ్డి సర్కారు కట్టుబడి ఉంటే ఫిబ్రవరి 7వ తేదీకి ముందే నిర్ణయం తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. వచ్చే నెల ఏడో తేదీ లోపు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టకుంటే ఫిబ్రవరి ఏడో తేదీన మాదిగల సునామీ హైద్రాబాద్‌ను తాకుతుందన్నారు. ఆ సునామీలో ఎవరైనా కొట్టుకుపోక తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో 'హైద్రాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక సమావేశం'లో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.

అంతకు ముందు సూర్యాపేట పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని మంగళ హారతితో స్వాగతం పలికారు. అక్కడ నుంచి డప్పు కొడుతూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నాడే సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ తెలంగాణాలో మొదటగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాటను ఐదు నెలలు అయినా నిలబెట్టుకోలేదన్నారు. అందువల్లే లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే వచ్చే నెల ఏడో తేదీన తమ లక్ష డప్పులు- వేల గొంతుల కార్యక్రమం నిర్వహించే అవసరమే ఉండేది కాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. నిండు శాసనసభలో చెప్పిన మాటను నిలబెట్టుకోలేక పోయాడన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేశారని ఇక్కడ అమలు చేయలేకపోయారని అన్నారు. నోటిఫికేషన్‌కు ముందే వర్గీకరణ చేస్తామని చెప్పి.. మాల రాజకీయ నాయకులు తెచ్చిన వత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో ఎంతో మంది మాదిగ నిరుద్యోగులు నష్టపోయారన్నారు. ఎస్సీల వర్గీకరణకు అడ్డుతగిలే మాలలకు భవిష్యత్‌లో పుట్టగతులు లేకుండా చేస్తామని, వారి మాటలు విని వర్గీకరణ చేయకుంటే రేవంత్ సర్కార్ కూడా కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఏది కావాలో తేల్చుకోవాలని స్పష్టం చేశారు.

మాలలు స్వార్ధపరులని అన్ని రంగాల్లో ఎదిగారని వాళ్ళు ఇంకా తమకు అడ్డం తగిలితే మౌనంగా చూస్తూ ఊరుకోమని మందకృష్ణ మాదిగ తెలిపారు. వారి మాటలకు విలువిచ్చి వర్గీకరణ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ యుద్ధం మొదలవుతుందన్నారు. శాంతియుతంగా ప్రదర్శనకు వెళుతున్నామని, వర్గీకరణ అమలు చేస్తే తాము స్వాగతిస్తామని లేని పక్షంలో తమ డప్పులే తమ ఆగ్రహాన్ని తెలియజేస్తాయన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు డప్పు వేసుకుని సునామీలా హైద్రాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. వేలాది మంది కళాకారుల గొంతులతో జరిగే సాంస్క్రతిక కార్యక్రమాన్ని మాదిగ బిడ్డలు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు అందరూ విజయవంతం చేయాలని కోరారు.

## వర్గీకరణకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

### వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు కరపత్రం విడుదల

**కంటోన్మెంట్ జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):**

న్యాయపరమైన హక్కుల కోసం మాదిగలు చేపట్టిన వర్గీకరణ పోరాటానికి మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మద్దతు తెలిపారు.వేల గొంతుకలు, లక్ష దప్పులు కార్యక్రమానికి సంపూర్ణ సంగీభావం ప్రకటించారు.కంటోన్మెంట్ లోని వెస్ట్ మారేడ్ పల్లిలో



తలసానితో భేటీ అయిన ఎంఆర్పీఎస్ జాక్ ఆయన మద్దతును కోరారు.దీనితో ఆయన సానుకూలంగా స్పందించారని,శాయశక్తుల వర్గీకరణకు అండగా నిలుస్తాని హామీ ఇచ్చినట్లు జాక్ నేతలు వెల్లడించారు.ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు, లక్ష డబ్బుల కార్యాక్రమానికి సంబందించిన కరపత్రాన్ని తలసాని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జాక్ నాయకులు ఏసూరి మహేష్, కే.ఎం కృష్ణ, ఎస్.అర్ మల్లేష్, పుల్లూరి మహేందర్, కొంగరి సతీష్, బొడ్డు మహేష్, కుర్మా మహేందర్, దేశపాక శ్రీనివాస్, జ్ఞాని, రాపాక అశోక్, గజ్జల శ్రీనివాస్, విజయ్ శంకర్, మహిళా నాయకురాలు నాగలక్ష్మి, కే. సురేష్, బట్టు శేఖర్, టి.ఎం. సురేష్ కే. శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ 77వ జయంతి వేడుకలు

### బండి సంజయ్ మాటలు బాధించాయి-విమల గద్దర్

### ఆటపాటలతో నివాళ్ళు అర్పించిన కళాకారులు

**కంటోన్మెంట్ జనవరి 31 (ప్రజాకలం ప్రతినిధి):**

పాట ,ఆట అంటేనే గద్దర్ గుర్తుకు వచ్చేలా తమ మార్కును చాటుకున్న ప్రజాయుద్ధ నౌకగా పేరుగాంచారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన ఆట పాటలతో ప్రజల గుండెల్లో నిలిచారు.ప్రజలను చైతన్యం చేసి ఒక్కతాటిపైకి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలను తన



పాటల రూపంలో ఆలపించి వాటి పరిష్కారం కోసం తపించారు. ఇలా ఆయన చేయని పోరాలు లేవు, ఆయన ఎదుర్కొన్న సవాళ్లు ఎన్నో. సంతోషమైన, దుఖమైనా తన పాటలోనే కలిపించేలా ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారు. దివంగత గద్దరు 77వ జయంతిని పురష్కరించుకొని వెంకటాపురం లోమహాబోధి విద్యాలయ ఆవరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ముఖ్యఅతిధిగా పాల్గొని తండ్రి చిత్ర పాటనికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సమాజానికి, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పై విమలా గద్దర్ తీవ్రంగా ఖండించారు.అలా మాట్లాడటం చాల్లాబాధాకరమన్నారు. బండి సంజయ్ గద్దర్ వెంట్రుకకు కూడా సరిపోడని ధీటుగా సమాధానం చెప్పారు.. ఈ సందర్భంగా స్కూల్ లో రెండు రోజుల పాటు వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భవాని తెలిపారు. గద్దర్ తో కలిసి పని చేసిన కళాకారులు, ఆయన అభిమానులు జయంతి వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారు.

## రానున్న రోజుల్లో కరెంటు కష్టాలు తప్పవు

**-పాదయాత్రగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కు చేరుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు**

**- సంగమేశ్వర,భసవేశ్వర ప్రాజెక్ట్ ల పై పెద్ద యెత్తున రైతులతో దండయాత్ర చేస్తాం**

**- గురుకుల హాస్టల్ లలో మధ్యాహ్న భోజనంతో విద్యార్థుల అవస్థలు**

**- ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**



గజ్వేల్ జనవరి 31 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గంమర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ సమీపంలోనీ కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో నిర్మించుకున్న ఫామ్ హౌస్ లో జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కెసిఆర్ సమావేశంఅయ్యారు. కోహీర్, జహీరాబాద్, ఝూరసంగం, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఝూరసంగం పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు పాదయాత్రగా కెసిఆర్ ను చేరుకొని, ఎంతో ప్రసిద్ధిగాంచిన కేతికి సంగమేశ్వర స్వామి ప్రసాదాన్ని కేసీఆర్ కు అందించారు. అనంతరం కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తూ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ పనులు పూర్తి కాకుండా టెండర్లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆపిందనీ, ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఎండబెట్టి రైతులతో కక్ష సాధింపు చేస్తున్నారని మండిపడ్డారు. సంగమేశ్వర, భసవేశ్వర ప్రాజెక్ట్ ల పై పెద్ద యెత్తున రైతులతో దండయాత్ర చేసి వాటిలోకి నీళ్లు తీసుకురావాలని గులాబీ అధినేత కెసిఆర్ హరీష్ రావును ఆదేశించారు. తెలంగాణ ప్రజలు ఆలోచన లేకుండా ఎవడో ఏమో చెప్తే నమ్మి ఓటేస్తే మంచి గుణపాఠం జరిగిందని అన్నారు. కష్టకాలంలో కరోనా లో కూడా రైతుల శ్రేయస్సు కోసం రైతు బందు ఇచ్చి రైతుల కోసం మంచి పథకాలు తీసుకువస్తే సంక్షేమ పథకాలు అన్ని గంగల కలిసి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టల్ లలో మధ్యాహ్న భోజనం బాగా లేక పిల్లలకు ఫుడ్ పాయిజన్ అవ్వడం విద్యార్థులు, తల్లిదండ్రులు బాధపడడం బాదా కలిగిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పోరాటాలు కొత్త కాదని, రాజకీయాల కోసం పుట్టింది కాదని గుర్తు చేశారు. మన ప్రభుత్వంలో నాలుగు ఎకరాలు ఉన్న రైతు నాలుగు కోట్ల ఆసామీనని ధీమాగా ఉండేవాడు, మారుమూల గ్రామాల్లో కూడా 40 లక్షలు ఎకరానికి ఉండేది ఇప్పుడు సగానికి సగం పడిపోయిందనీ నేటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల పాలిట శాపంగా మారిందని అన్నారు.

ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు కోపంగా ఉన్నారని, సంవత్సర కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, సునీత లక్ష్మారెడ్డి, చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, జహీరాబాద్ నియోజకవర్గంకు సంబంధించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం

### దశాబ్దాల పోరాటానికి దక్కిన అరుదైన గౌరవం

### దళితరత్నమబ్బు పరశురామ్ మాదిగ



మల్కాజిగిరి,జనవరి31,(ప్రజా కలం ప్రతినిధి)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల దళితరత్న మబ్బు పరశురామ్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.మంద కృష్ణ మాదిగకి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ,మాదిగ ఉప కులాల కోసం గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదికి ప్రజా వ్యవహారాల కింద పద్మశ్రీ అవార్డు ప్రకటించడం జాతి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.ఎస్సీ లోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ప్రకాశం జిల్లా,ఈదురుముడి గ్రామం లో 1994 జులై 7వ తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని మంద కృష్ణ మాదిగ ఏర్పాటు చేయడం జరిగిందని

3 దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ జాతి కోసం,దివ్యాంగుల ఫించన్ కోసం,చిన్న పిల్లలు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారి కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. జాతి కోసం అనేక పర్యాయాలు సభలు,సమావేశాలు,ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించారు,వీటి ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 7 మందితో కూడిన ధర్మాసనం మాదిగ,మాదిగ ఉప కులాల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని కుట్రలు చేధించడానికి ఫిబ్రవరి 07 వ తేదీన మహా సాంస్కృతిక ప్రదర్శన లక్షల డప్పులు వేయి గొంతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కవులు,కళాకారులు,మేధావులు కులాలకు,మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మల్కాజిగిరిలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

**మల్కాజిగిరి,జనవరి31,(ప్రజా కలం ప్రతినిధి)**

మల్కాజిగిరి తహసిల్దార్ సీతారాం సమక్షంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ హాజరై వివిధ డివిజన్ ల కార్పొరేటర్ లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా .. పేదింటి అడ పిల్ల పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి కట్టుబడి చెక్కుతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలని,సీఎం డౌన్ డౌన్ అంటూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు.దీంతో బీఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.రెండు వర్గాల మధ్య తోపులాట జరిగి ఘర్షణకు దారి తీసే ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పి పంపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మేకల సునీత రామ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, శ్రవణ్,గున్నాల సునీత శేఖర్ యాదవ్,నాయకులు జగదీష్ గౌడ్,రామచెర్ల నర్సింగ్, భాగ్యానందరావు తదితరులు పాల్గొన్నారు.



## వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మాదిగ సంక్షేమ సంఘం మల్కాజిగిరి నాయకులు

**మల్కాజిగిరి,జనవరి31, (ప్రజా కలం ప్రతినిధి)**

ఫిబ్రవరి 7న జరగనున్న వేల గొంతులు లక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాదిగ సంక్షేమ, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీ ఆటో అడ్డ నుంచి దొండ్ల బస్తి తదితర ప్రాంతాలలో డప్పుల సప్పుడుతో ర్యాలీగా ఫిబ్రవరి 7 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంఘ నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలో ఉన్న 59 కులాలలో 58 కులాలు వర్గీకరణ కావాలంటుంటే ఒక్క కులం మాత్రమే స్వార్ధపూరితంగా వర్గీకరణకు అడ్డుపడుతున్నారని వారి స్వార్ధ బుద్ధిని సమాజం ముందు ఉంచే అందుకే ఈ ఉద్యమం నడుస్తుందన్నారు. మందకృష్ణ మాదిగ చేస్తున్నావు ఉద్యమం మాదిగలకే కాకుండా యావత్ మానవజాతి మెచ్చిన ఉద్యమమని మానవ హక్కులే మాదిగ ఆకులని మాదిగ హక్కులని సమాజం గుర్తు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ నాయకులు విజయ రావు మాదిగ,వికలాంగుల హక్కుల జిల్లా అధ్యక్షులు వినయ్ మాదిగ,జి నర్సింగ్, జి కృష్ణ, ప్రభాకర్,జర్నలిస్టు మనోహర్,రామచెర్ల నర్సింగ్, మాసపాక రమేష్,రాజు,డప్పు సాయి,గణేష్,అంజయ్య చిరంజీవి,మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com